# కర్నూలు | నంద్యాల వార్త

6 ఆగస్టు 2022 శనివారం పేజీలు 4


## 5 రెడియల్ క్రస్ట్‌గేట్లతో కొనసాగుతున్న నీటివిడుదల



**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు05,ప్రభాతవార్త :** శ్రీశైలం నీలంసాగర్ డ్యాంకు వదర ప్రవాహ వేగం పెరగడంతో జలశయం ఇంజనీర్లు డ్యాం 5 రెడియల్ క్రస్ట్‌గేట్లను ఒకోక్కటి 10 అడుగుల ఎత్తుమేరకు తేరచి స్పిల్‌వే గుండా 1,39,915 క్యూసేక్కుల నీరు దిగువ సాగర్‌కు విడుదల చేయడం జరుగుతుంది.ఈ రకమంలోనే గంగమ్మ శ్రీశైలం రిజర్వాయర్ నుండి రివ్వున ఎగిసిపడుతూ నాగార్జునుని చెంతకు పరుగులిడుతుంది.కాగా వరద తాకిడితో జలశయం తోనికిసులాడుతేంది.అదే విధంగా జలశయం నుండి ఎగిసిపడుతున్న నీటి జలదారలను అహ్లాదకరంగా యాత్రికులు చూస్తు మైమరసిపోతున్నారు.కాగా జలశయం వద్ద యాత్రికుల సందడి పెరిగింది.ఈ నేపథ్యాంలోనే ఎగువ ఉన్నా జలశయాల నుండి వచ్చిచేరుతున్న నీటిని జలవనరులశాఖ అదికారులు అంచనాలు వేస్తు అప్రమత్తంగా ఉన్నారు.కాగా వరద నీరు అత్యదిక క్యూసేక్కులు చేరడంతో డ్యాం జలకళను సంతరించుకుంది.ఈక్రమంలోనే శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్లను తేరచి 34,928 క్యూసేక్కుల నీరు,విధ్యుత్ ఉత్పత్తి ద్వారా 39,077 క్యూసేక్కుల నీరు,సుంకేసుల నుండి 78,584 క్యూసేక్కుల నీరు, మొత్తం 1,52,589 క్యూసేక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది.కాగా శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది.ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్ శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 884.80 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 214.8450 టియంసిలుగా నమోదు అయింది.అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రాం ఎడమ గట్టు జలవిధ్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అదికారులు విధ్యుత్ ఉత్పత్తిని కోనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 31,784 క్యూసేక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 31,112 క్యూసేక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.

### తుంగభద్ర జలాశయానికి

## కొనసాగుతున్న వరద ఉధృతి



**నిండుకుండలా తుంగభద్రమ్మ**

**- 10గేట్ల ద్వార దిగువకు నీరు విడుదల**

**హొళగుంద,ఆగస్టు 5,ప్రభాతవార్త :** కర్ణాటక రాష్ట్రంలోని ఎగువ ప్రాంతాల్లో గత కొన్నిరోజులుగా యధేచ్ఛగా కురుస్తున్న వర్షాల కారణంగా హొస్పేట్‌లోని తుంగభద్ర జలాశయానికి భారీ ఎత్తున వరద నీరు కొనసాగుతూనే ఉంది. జలాశయం పూర్తి నీటి మట్టం చేరుకుని అధిక మోతాదులో వరద నీరు ఇన్‌ఫ్లో రూపంలో వచ్చి చేరుతుండడంతో జలాశయం నిండుకుండలా తొణికిసలాడుతుంది. దీంతో తుంగభద్ర బోర్డు అధికారులు జలాశయానికి ఉన్న 10గేట్లను ఒకటిన్నర అడుగు మేర ఎత్తి 34,524క్యుసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అలాగే డ్యాంలో సుమారు 47,090క్యుసెక్కుల వరదనీరు ఇన్‌ఫ్లోరూపంలో డ్యాంలోకి వచ్చి చేరుతున్నట్లు డ్యాం అధికారులు వెల్లడించారు. జలాశయం నందు నీటినిల్వలు 1631.84అడుగుల్లో 101.148టిఎంసిల నీరు నిల్వ ఉందని అధికారులు తెలిపారు. డ్యాం భద్రత దృష్ట్యా నీటిని నిల్వ చేయకుండ దిగువకు అవసరం మేర గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తుండడం గమనార్హం.

## ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలి - టీజీ వెంకటేష్



### ఎం.ఏ.రవుఫ్ స్మారక ఫుట్ బాల్ పోటీలు ప్రారంభం

**కర్నూలు, ఆగస్టు 05, ప్రభాతవార్త :**

పోటీల ఆర్గనైజర్లు, క్రీడాకారులు మంచి అలవాట్లతో రాణించి సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ వ్యాఖ్యానించారు. శుక్రవారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ అవుట్డోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎం ఏ రవుఫ్ స్మారక అంతర్ పాఠశాల ఫుట్బాల్ పోటీలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. మొదట కుటుంబం ,అనంతరం సమాజం భివృద్ధికి పాటు పడే వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.జీవితమే క్రీడలుగా అలుపెరగని సేవలందించి. అనారోగ్య కారణంగా రవుఫ్ మనముందు లేకపోవడం దురదృష్టకరమన్నారు. కర్నూల్ నగరాన్ని క్రీడా నగరంగా క్రీడాకారుల అభివృద్ధికి పాటు పడే టి.జీ కుటుంబ సభ్యులకు నిర్వాహకులు అభినందనలు తెలిపారు. పోటీలకు విశేష స్పందన లభించిందని పోటీలకు 14 జట్లు పోటీ పడ్డాయని.. హైదరాబాద్ నుండి క్వాలిఫైడ్ రెఫ్రీ హనుమంతు హాజరయ్యారు. ఆయన అధ్వర్యంలో పోటీలను జాతీయ స్థాయి క్రీడాకారులు శంకర్, ఫరూఖ్ లు న్యాయబద్ధంగా నిర్వహించారు. పోటీలకు మంత్రాలయం ఎమ్మిగనూరు,కోడుమూరు,సి.బెళగల్,కల్లూరు , కర్నూలు నగరానికి చెందిన 14 జట్లు పోటీ పడ్డాయి. ఈ కార్యక్రమంలో క్రీడా సంఘాల ప్రతినిధులు హాకీ సుధీర్, సాఫ్ట్ బాల్ గంగాధర్, కరాటే ప్రతాప్, ఆర్చరీ నాగ రత్నమయ్య ఖో ఖో భిమ్మనాయుడు, పవర్ లిఫ్టింగ్ వేణుగోపాల్, టి.టి.ప్రసాద్, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు చిట్టిబాబు, ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల కర్నూలు జిల్లా సంఘ అధ్యక్షులు కొండేపోగు చిన్న సుంకన్న వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## టీజీ భరత్ జన్మదిన వేడుకలు

**కర్నూలు, ఆగస్టు 05, ప్రభాతవార్త :** ప్రముఖ పారిశ్రామికవేత్త, తెలుగుదేశం పార్టీ కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి టీజీ భరత్ జన్మదిన వేడుకలు కర్నూలు నగరంలో అభిమానుల కోలహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆయన స్వగృహంలో వేద పండితుల ఆశీర్వాదం అనంతరం నగరంలోని గోశాల నందు, అలాగే రేణుక ఎల్లమ్మ ఆలయంలోనూ ప్రత్యేక పూజలను నిర్వహించారు. టీజీ భరత్ జన్మదిన సందర్భంగా అభిమానులు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. పెద్ద మార్కెట్ వద్ద, అలాగే మౌర్య ఇన్ హోటల్ ఆవరణంలో భరత్ అభిమానులు రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. అలాగే క్రీడాభిమానులు 2 కే రన్ నిర్వహించి టీజీ భరత్ పట్ల తన అభిమానాన్ని చాటుకున్నారు. అలాగే తన జన్మదినం సందర్భంగా టీజీ భరత్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలోనూ, అలాగే సిల్వర్ జూబ్లీ కళాశాలలోనూ సొంత ఖర్చుతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ లను ప్రారంభించారు. అనంతరం మౌర్య ఇన్ నందున్న పరిణయ ఫంక్షన్ హాల్ నందు అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను టీజీ భరత్ కట్ చేసి సందడి చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు భరత్ అభిమానుల మధ్య ఉండి జన్మదిన సంబరాలను జరుపుకున్నారు. టీజీ భరత్ జన్మదిన వేడుకలకు నగర ప్రజలే కాకుండా, పలు ప్రాంతాల ప్రజలు వచ్చి శుభాకాంక్షలు తెలియజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.



## ఉరుకుంద ఈరన్నస్వామివారి హుండీ ఆదాయం రూ.61,50,948



**కౌతాళం, ఆగస్ట్05, ప్రభాతవార్త ;** మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయంలో శుక్రవారం ఆలయ ఈఓ వాణి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో రూ.61,50,948 నగదు, సిల్వర్ 11కేజీల 300 గ్రా., బంగారం 2 గ్రాముల 400 మి.గ్రా. వచ్చిందన్నారు. వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వినియోగిస్తామని ఈఓ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి, ఆదోని దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, దేవస్థాన సిబ్బంది, సేవకులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాతో ఉద్యోగావకాశాలు : కలెక్టర్

### కష్టపడితేనే ఉన్నత స్థాయికి చేరుకోగలం

**- జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు**

**కర్నూలు, ఆగస్ట్ 05, ప్రభాతవార్త :** కష్టపడితేనే ఉన్నత స్థాయికి చేరుకోగలం అని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు పేర్కొన్నారు. కర్నూలు నగరంలోని మదర్ థెరిస్సా ఇన్స్టిట్యూట్ అఫ్ ఫార్మాసెటికల్ అండ్ రీసెర్చ్ కళాశాల నందు ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు, నగర పాలక సంస్థ మేయర్ బి.వై.రామయ్య, మదర్ థెరిస్సా ఇన్స్టిట్యూట్ అఫ్ ఫార్మాసెటికల్ అండ్ రీసెర్చ్ కళాశాల డైరెక్టర్ సురేష్, డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి, డిఆర్డిఎ పిడి శ్రీధర్, జిల్లా ఉపాధి కల్పనాధికారి సోమశివా రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాలో 17 కంపెనీలు పాల్గొంటున్నాయని, 1000 ఉద్యోగాల నియామకాలు ఇవ్వడం జరుగుతోందన్నారు . ఇది గొప్ప అవకాశం అని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. వేతనం తక్కువ అనే ఆలోచన వదిలేసి, వచ్చిన ఉద్యోగంలో చేస్తున్న పనిపట్ల శ్రద్ధతో కష్టపడండి..ఫలితం వస్తుందని ఉన్నత శిఖరాలకు చేరుకునీటారని కలెక్టర్ హితవుపలికారు.. ఒక్కపుడు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ కోసం క్యూ లో నిలబడేవాళ్ళమని ఎంతో కష్టపడే వారమని, కాని ఇప్పుడు కంపెనీలే మీ ముందుకు వస్తున్నాయని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నగర మేయర్ బి వై రామయ్య మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు నిరుద్యోగం తగ్గించి ప్రతి ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలనే ఉద్దేశ్యంతోనే ఈరోజు ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహినీచుకుంటున్నామని అందుకు చాల సంతోషంగా ఉందన్నారు. ఉద్యోగం వచ్చిన రాకపోయినా ఎవరు కూడ నిరుత్సాహం పడకుండా ఏ తప్పిదం వల ఉద్యోగం రాలేదో తెలుసుకొని మరల ఉద్యోగం కోసం ప్రయత్నించేటప్పుడు ఆ తప్పిదని దృష్టిలో ఉంచుకొని వెళ్లినట్లైతే ఖచ్చితంగా ఉద్యోగం సాధించగలరని తెలిపారు. మన ప్రభుత్వంలో చాల జాబ్ మేళాలు నిర్వహించాం, లక్షా 35 వేల సచివాలయ ఉద్యోగాలు ఇచ్చాం అంతేకాకుండా గతంలో మేము కూడ కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్ తరుపున జాబ్ మేళా నిర్వహించి 2,800 మంది ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. మీరందరూ ఉద్యోగం సాధించాలి అనుకున్నపుడు అన్నీ అనుకూలంగా ఉండాలి అనే ఆలోచన నుంచి బయటకు వచ్చి కష్టపడితే.. తప్పకుండా తల్లిదండ్రులు గర్వించేలా ఉన్నత స్థాయికి చేరుకోగలరు అని ప్రోత్సహించారు.. ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల హెడ్స్, యువతీ యువకులు పాల్గొన్నారు.




## పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం

**గ్రీవియన్స్ డే నిర్వహించిన ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్**

**కర్నూలు, ఆగస్ట్ 05, ప్రభాతవార్త :** సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత .పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు ఈ రోజు కర్నూలు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ వెల్ఫేర్ డే (గ్రీవియన్స్ డే) ను నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు మరియు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది మొత్తం 16 మంది మెడికల్, హెల్త్ , మ్యూచువల్ ట్రాన్స్ఫర్స్ తదితర సమస్యల గురించి జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ వారి సమస్యలను విని,వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతానని సిబ్బందికి భరోసా కల్పించారు. ఆయా ఫిర్యాదులపై సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ(డిపివో) అధికారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి, ఆ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సిబ్బంది యొక్క సంక్షేమంలో భాగంగా ప్రతి శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను తనకు నిర్భయంగా తెలియజేసుకోవచ్చుని, సిబ్బంది సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి గ్రీవియన్స్ డే ను ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఏఓ సురేష్ బాబు పాల్గొన్నారు.

## ఎస్‌ఆర్‌బిసి కార్యాలయలో ఉద్యోగుల చేతివాటం



ఎస్ఆర్‌బిసి కార్యాలయంలో

**నంద్యాల, ఆగష్టు 5, ప్రభాతవార్త:** నంద్యాల శివారులో ఉన్న ఎస్ఆర్‌బిసి కార్యాలయాల్లో అవినీతి రాజ్యమేలుతుంది. ఆ ప్రాంగణంలో ఎస్ఆర్‌బిసి సర్కిల్-1, 2, 3 కార్యాలయాలు ఉన్నాయి. ఈకార్యాలయాల్లో సుమారుగా 145 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. ఇక్కడ సర్కిల్ -1 కార్యాలయంలో పనిచేసే ఓ ఉద్యోగి తన చేతివాటం ప్రదర్శిస్తు తోటి ఉద్యోగుల దగ్గరనే పైసలు వసూలుచేస్తున్నారన్న అరోపణలు వినిపిస్తున్నాయి. సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఆ ఉదో ్యగిని తోటి ఉద్యోగుల ఏమైనా అరియర్స్ రావాల్సి ఉన్నా, ఇక్రిమెంట్లు ఇవ్వాల్సి ఉన్నా, టిఏ బిల్లులు మంజూరు చేయాల్సి ఉన్నా ఒక్కొక్కరి నుంచి అధిక మొత్తంలో వసూలు చేయడంతో సంబంధిత సిబ్బంది ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేసినట్లు తెలుస్తోంది. ప్రతి ఉదో ్యగి సంవత ్సరాంతం తరువాత ఒక ఇంక్రిమెంట్ వస్తుంది. ఇంక్రిమెంట్ మంజూరు చేయాలం టే సంబంధిత అధికారికి మంజూరు కొరకు ఆ ఉదో ్యగి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆ అధికారి సంతకం పెట్టినా సంబంధిత వేతనాలు చేసే వ్యక్తులు

2లో

## నేటి నుంచి ఏపీ టెట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**- కంప్యూటర్ బేస్‌డి టెస్టు కింద నంద్యాలల్లో 4 పరీక్ష కేంద్రాలు**



**నంద్యాల విద్య, ఆగష్టు 5, ప్రభాతవార్త:** రాష్ట్ర పాఠశాల విద్యాసంచాలకులు అదేశాల మేరకు ఏపీ టెట్ పరీక్షలను కంప్యూటర్ బేస్‌డ్ టెస్టు కింద ఈనెల 6వ తేది నుంచి 21 వరకు నంద్యాల్లోని 4 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిసు ్తన్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి పి వసుంధరా దేవి తెలిపారు. ఈపరీక్షలు ఉదయం సెషన్ 1 కింద 9.30 గంటల నుంచి 12 గంటల వరకు సెషన్2లో మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడతాయి. నంద్యాల్లో సెంటర్ నంబర్‌నం.1454లో రాజీవ్‌గాంధీ మెమోరియల్ కళాశాల అఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీలో 4631 మంది విద్యార్థులు, 4431 సెంటర్‌లో రామకృష్ణ డిగ్రీ, అండ్ పిజి కళాశాలలో 1734 మంది విద్యార్థులు, 4591సెంటర్‌లో శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో 1928 మంది విద్యార్థులు, 23719 ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాల 1229 మంది పరీక్షకు హాజరవుతున్నారు. పరీక్షలకు మొత్తం 9522 మంది విద్యార్థులు హాజరయ్యేందు కుఅన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. అభ్యర్థులు తమకు కేటాయించిన తేదిల్లో పరీక్ష కేంద్రాలకు నిర్వహించబడే పరీక్షలకు హాజరుకావాలని తెలియజేశారు. పరీక్షకు హాజరుకాబోయే విద్యార్థులు పరీక్ష సమయం కంటే అరగంట ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. పరీక్షకు హాజరగు అభ్యర్థులు తమ హాల్‌టిక్కెట్‌తో పాటు ఏదైనా గుర్తింపుకార్డుతో హాజరుకావాలి. స్పెషల్ క్యాటగిరి అభ్యర్థులైన అంధులు, దివ్యాంగులు తమయొక్క పిహెచ్ సర్టిఫికెట్‌తో పరీక్షకు హాజరుకావాలని డిఇఓ తెలిపారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పా

**- వెలుగోడు నుండి వేంపెంట బీటీ పనులు ప్రారంభం**

**- రూ.50లక్షలతో 4 కిమీటర్ల బీటీ రోడు**



**వెలుగోడు, అగష్టు5, ప్రభాతవార్త :** వెలుగోడు పట్టణం శుక్రవారం అభివృద్ధి పనులను శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన వెలుగోడు పెట్రోల్ బంకు సమీపంలో వెలుగోడు-వేంపెంటకు వెళ్ళి రహదారి బీటీ పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రాకతో వైకాపా నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అయన మాట్లాడుతూ వెలుగోడు- వేంపెంటకు వెళ్ళి రహదారి రూ.50లక్షల అర్ అండ్ బీ నిధుల నుండి 4 కిమీటర్ల బీటీ నిర్మిస్తున్నట్లు అయన తెలిపారు. ఈ రహదారి పూర్తిగా మరమ్మతులకు గురి అయినట్లు తన దృష్టి రావడంతో వెంటనే ఈ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల జయపాల్,శ్రీశైల నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త శిల్పా భువనేశ్వరరెడ్డి, ఎంపీపీ లాలం రమేష్,జెడ్పీటీసీ అమిరూన్ బి, సింగిల్ విండో చైర్మన్ వంగాల నాగేశ్వరరెడ్డి , ప్రధానకార్యదర్శి రాంమోహన్‌రెడ్డి,షంషీర్ అలి, ఎంపీటీసీలు నసురుద్దీన్, చాంద్ బాషా, శివశంకర్‌నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పొంగిన కుందూ.. అష్టదిగ్బంధంలో 20 గ్రామాలు



ఉధృతంగా ప్రవహిస్తున్న కుందూ

**కోవెలకుంట్ల,అగస్టు 5,ప్రభాతవార్త :** కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్‌లో గత రెండు రోజులుగా కుండపోతగా కురుస్తున్న వర్షాలు కుందూ నది ఉప్పొంగి ప్రవహిస్తుంది.దీనితో కొన్ని గ్రామాలు జలదిగ్బంధములో చిక్కుకోగా యం.గోవిందిన్నె ప్రమాద అంచులోకి చేరుకుంది.ఈ గ్రామం పూర్తిగా నదీ అనుకుని ఉండటముతో తేలిక పాటి వర్షాలకే గ్రామంలోకి చేరుతుంది. దీనితో రెండు రోజులుగా కుండ పోత వర్షాలుకు పూర్తిగా ద్వీపకల్పముగా మారింది.కుందూ వెంట 20గ్రామాల ప్రజలు బిక్కు బిక్కుమంటు జీవనము సాగిస్తున్నారు. నంద్యాల మండలంలోని పసులూరు,



తోగడుచేడు, గోస్పాడు మండంలోని రాయపాడు తెల్లపురి కోవెలకుంట్ల మండలంలోని లింగాలచ వల ్లంపాడు, చిన్నకొపెర్ల,యం.గోవిందిన్నె జోలదేరాశి,కంపమల్ల, పొట్టిపాడు, భీమునిపాడు, దొర్నిపాడు మండలంలోని క్రిష్టిపాడు, ఉయ్యాలవాడ మండంలోని హరివరము నర్సిపల్లె అలూరు, మాయలూరు, రూపనగుడి,ఉయ్యాలవాడ, పెద్దయమ్మనూరు, బోడెమ్మనూరు, అర్‌జంబులదిన్నె కడప జిల్లాలోని కొన్ని గ్రామాల్లో ప్రజలు కుందూ పరివాహక ప్రాంతాల వరదిలో ఉన్నారు. దీని ప్రభావముతో ఏటా వర్షాకాల సమయంలో నిత్యము టెక్షన్‌తో జీవించాల్సి దుస్తితి వస్తుంది. వర్షాలకు తోడు శ్రీశైల రిజర్వాయరు గేట్లను ఎత్తి వేయడముతో కుందూ మరింత ఉగ్రరూపము దాల్చుతుంది.దీనితో గోస్పాడు మండంలోని రాయపాడు వద్ద వంతెనపై బాగమునకు వర్షపు నీరు చేరి ప్రవహిస్తుంది.దీనితో అటు వైపు వెల్లరాదని అదికారులు హెచ్చరికలు జారీ చేశారు.అలాగే వల్లంపాడు లింగాల గ్రామాల మద్య ఉన్న కుందూ వంతెన అంచుల వరకు నీరు చేరింది.అలాగే నల్లవాగు పూర్తిగా ఉధృతంగా ప్రవహిస్తుంది. అలాగే లింగాల, గుండుపాల గ్రామాల మద్య ఉన్న పాలేరు ఉధృతముగా ప్రవహిస్తుంది.పాలకులు జోలదోరాశి రిజర్వాయరు అంటు సాగదీస్తుండటబముతో ఏటా ఖరీప్‌లో సాగు చేసిన పంటలన్నీ కుందూ పాలు అవుతున్నాయి. ప్రభుత్వం వరద సహాయం చేస్తు అది అరకొరగానే అందతుంది. దీనతో నదీ పరివాహక ప్రాంతాల రైతులు ఏటా లక్షల్లో నష్టాపోతున్నారు. దీనికి శాశ్వత పరిసా ్కరము రిజర్వాయరే శరణ్యమని అంటున్నారు.

## శ్రీస్వామి అమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు04,ప్రభాతవార్త :** లోక కలా ్యణం కోసం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకోని దేవస్థానం శుక్రవారంనాడు సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలనక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యణాన్నికాంక్షిసూ ్త అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.ఆ తరువాత విశేషంగా అమ్మవారికి అష్టోత్తరం,త్రిశతి,ఖడ్గమాల,సహస్రనామపూజలు,స్వామివారికి సహస్రనామార్చన జరిపించబడింది.చివరగా ఊయలసేవ నిర్వహించబడింది. ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.



## అంకాళమ్మ వారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు04, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారనాడు ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేష పూజ జరిపించబడింది. ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం, విశేష అర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రదాన ఆలయానికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది. చతుర్బుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన ధమురుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గందోదకం, పుష్పోదకం, విశేషఅభిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

## ఆర్.టి.సి బస్సుడీ- యువకుడు దుర్మరణం

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు04, ప్రభాతవార్త :** శ్రీశైలంప్రాజెక్టు కాలనీ సుండిపెంట బస్టాండు నందు శుక్రవారం తెల్లవారుజామున రాజమహేంద్రవరం డిపోకు చెందిన ఆర్.టి.సి బస్సు సుండిపెంట గ్రామం నివాసి అయిన పరిశపోగు యేసును ప్రమాద వశాత్తు బస్సుడీ కోనడంతో సంఘటన స్థలిలోనే దుర్మరణం చేందాడు. ఈక్రమంలోనే స్థానికంగా ఉన్నా వ్యక్తులు పోలీసులకు సమాచారం అందించి హుటాహుటిన స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ క్రమంలోనే జరిగిన సంఘటన విషయమై వారి యొక్క కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడం జరిగింది. అదే విధంగా మృతి చెందిన పరిశపోగు యేసు మృతాదేహన్ని చూసి బార్య, పిల్లలు, బంధువులు కన్నీరుమున్నిరుగా విలపించారు. కాగా దుర్మమరణం పాలైన యేసు(45)సంవత్సరాలు స్థానికంగా ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ వ్యక్తికి బార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అదే విధంగా జరిగిన సంఘటనపై స్థానిక పోలీసులు బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకోని కేసు నమోదు చేసుకోని దర్యప్తు చేస్తున్నారు. అదే విధంగా సంఘటన జరిగిన వెంటనే సమాచారం తెలుసుకున్న ఆర్.టి.సి శ్రీశైలం ష్టేషన్ మేనేజర్ మదుకుమార్ సుండిపెంట బస్టాండుకు చేరుకోని స్థానికుల నుండి సమాచారం అడిగితె లుసుకున్నారు.

## ఇళ్లలోకి వర్షపు నీరు

**కోవెలకుంట్ల, అగస్టు 5, ప్రభాతవార్త :** వర్షాకాల ం కావడముతో అనునిత్యము వర్షాలు కురువడముతో వీదులన్నీ జుర్రేరును తలపిస్తుండముతో వర్షము నీరు ఇళ్లలోకి చేరుతున్నాయి. కోవెలకుంట్ల పట్టణంలో గత మూడు రోజులుగా అనునిత్యము సాయంత్ర సమయాల్లో బారీ అతిబారీ వర్షాలు కురుస్తున్నాయి. గత రాత్రి కుండ పోతగా వర్షము కురువడముతో వీదులన్నీ జుర్రేరును తలపిస్తున్నాయి. దీనితో లోత్తు వీదుల్లోని వర్షము నీరు ఇళ్లలోకి చేరుతున్నాయి.

# ఎస్ఆర్‌బిసి కార్యాలయంలో ఉద్యోగుల చేతివాటం

**మొదటి పేజీ తరువాయి :** పెట్టడం పైసల కోసం ఇబ్బంది పెట్టడం ఆ కార్యాలయంలో మామూలైం దదని తోటి ఉద్యోగస్తులు ఆరోపిస్తున్నారు. బయటి ప్రాంతాలకు వెళ్లి వచ్చిన తరువాత టిఎ బిల్లులు సైతం ఇదే పద్దతి పాటించాల్సి ఉంటుంది. ఉద్యోగి కరువు భత్యం బకాయిలు కూడ చెల్లించాల్సి ఉన్నప్పటికి దానికి సంబంధిత సిబ్బంది వేతనాలు బిల్లు చేసి ట్రెజరీ కార్యాలయాలకు పంపిన అనంతరం వారి వ్యక్తిగత ఖాతాలకు జమ అవుతాయి. ఇలాంటి సందర్భాల్లో తోటి ఉద్యోగస్థుల నుంచి పైసలు ఇస్తేనే బిల్లులు పాస్ అవుతున్నాయన్న ఆరోపణలు. దేవుడు వరమిచ్చిన పూజారి వరమివ్వని విధంగా ఈకార్యాలయంలో ఆ ఉద్యోగి చేతివాటంతో విసిగి వేసారిన తోటి ఉద్యోగులు సంబంధిత ఉన్నతాధికారులకు అకాశరామన్న ఉత్తరం లాగ ఏవరి పేర్లు లేకుండా రాతపూర్వకంగా ఫిర్యాదుచేసినట్లు తెలిసింది. దీనిపై ప్రభాతవార్త సూపరింటెండెంట్ ఇంజనీర్ కబీర్‌ను వివరణ అడగగా నేను ప్రస్తుతం కర్నూలులో చీఫ్ ఇంజనీర్ ఇన్‌చార్జ్గా విధులు నిర్వహిస్తున్నానని నంద్యాల్లో కూడ బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికి నా దృష్టికి ఇంతవరకు రాలేదని వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివకుమార్‌ను ప్రభాతవార్త వివరణ అడగగా ఆరోపణలు వచ్చినమాట వాస్తవమేనని సంబంధిత ఉద్యోగిని నెలకిందటే సాధారణ బదిలీలో భాగంగా బదిలీచేశామని ప్రభాతవార్తకు తెలిపారు.

## అంబేడ్కర్ ఓపెన్ డిగ్రీలో చేరేందుకు దరఖాస్తుల ఆహ్వానం

**ఆదోనిలీగల్, ఆగస్టు05, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అధ్యయన కేంద్రం కో-ఆర్డినేటర్ మురళీమోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థులు ఇంటర్ లేదా ఐటీఐ లేదా డిప్లొమా లేదా ఓపెన్ ఇంటర్ పూర్తి చేసి ఉండాలన్నారు. ఈనెల 16వ తేదీలోపు దరఖాస్తులను స్థానిక అధ్యయన కేంద్రంలో అందజేయాలన్నారు. అలాగే రెండు, మూడో సంవత్సరం అడ్మిషన్ ఫీజును ఈనెల 16వ తేదీలోపు విద్యార్థులు చెల్లించాలన్నారు. మరిన్ని వివరాలకు స్థానిక అధ్యయన కేంద్రాన్ని సంప్రదించాలన్నారు.

# కుందూ ఉగ్రరూపం

**బండిఆత్మకూరు, ఆగష్టు 5, ప్రభాతవార్తః**

వర్షాల ప్రభావంతో కుం దూనదిలో వరదనీరు పోటెత్తుతుంది. బండిఆత్మకూరు మండలంలోని బోజనం, సంతజూటూరు, పరమటూరు, బండిఆత్మకూరు, పార్నపల్లె, కాకనూరు, అయ్యావారి కోడూరు గ్రామాల వెంట కుందూనది ప్రవహిస్తుంది. శుక్రవారం తెల్లవారుజామున నుంచి గంట గంటకు వరద ఉధృతి పెరుగుతుంది. ఎగువ ప్రాంతాల్లో వర్షం పడేకొద్ది వరదపెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఎగువ ప్రాంతాల నుంచి 19,455 క్యూసెక్కుల నీరు కుందూనదికి చేరుతుంది. సంతజూటూరు పికప్ అనకట్ట వద్ద కెసికెనాల్‌కు 624 క్యూసెక్కుల నీరు మళ్లించడం జరిగిందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. చేపలవేటకు వెళ్లవద్దని, నదిపరిసర ప్రాంతాల రజకులు నదిలోకి వెళ్లవద్దని తహశీల్దార్ తెలిపారు. బోజనం, పరమటూరు, బండిఆత్మకూరు గ్రామాల వంతెనల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా విర్ఎలను కాపలపెట్టనట్లు తహశీల్దార్ ఉమారాణి తెలిపారు. మండలంలోని కుందూనది గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు.

## పంట నష్టం వివరాలను నమోదు చేయాలి

### - జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు

**కర్నూలు, ఆగస్టు 5, ప్రభాతవార్త :** పీఎం కిసాన్‌కు సంబంధించి పెండింగ్లో ఉన్న రైతులతో ఈ కేవైసీ వారంలోపు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. వ్యవసాయ శాఖ సమీక్షల్లో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 40 శాతం ఈ కేవైసీని రైతు భరోసా కేంద్రాలకు లక్ష్యాలను నిర్ణయించి వారంలోపు పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రకృతి విపత్తుల కారణంగా నిర్వహించే పంట నష్టపు వివరాలను ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా పక్కాగా నమోదు చేయాలని సూచించారు.. ఎండోమెంట్ భూములకు సంబంధించి కౌలు రైతులకు సిసిఆర్ సి కార్డుల మంజూరుకు ఎండోమెంట్ అధికారుల తో వివరాలు తీసుకుని తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. సీడ్ విలేజ్ ప్రోగ్రాం సీరియస్గా తీసుకోవాలని సీట్ విలేజ్ లో ఒకే పంటను సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి జిల్లాలో మిల్చింగ్ అనిమల్స్ ఎన్ని ఉన్నాయో, సూక్ష్మస్థాయిలో వివరాలు సేకరించాలని ఆ శాఖ అధికారి డాక్టర్ రామచంద్రయ్య ను ఆదేశించారు.. అప్పుడే ఃఓఅజ, ంఓఅజ లకు మ్యాప్ చేయించడానికి వీలవుతుందన్నారు.. పశువులకు వ్యాక్సిన్ కూడా షెడ్యూల్ ప్రకారం చేయించాలని ఆదేశించారు జిల్లాలో గొర్రెలు మేకలు ప్రస్తుతం 14 లక్షలు ఉన్నాయని, వీటికి అదనంగా ఇంకో 14 లక్షలు పెంచాలని కలెక్టర్ సూచించారు.. డోన్ వద్ద మీట్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటు అవుతుండడం వల్ల డిమాండ్ పెరుగుతుందన్నారు.. ఆదోని ప్రాంతంలో కరువు నివారణకు వీలుగా అగ్రికల్చర్, ఇతర అనుబంధ శాఖలన్నీ ఉపాధి కల్పన కల్పించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.. సూక్ష్మ సేద్యం, హార్టికల్చర్, ఫిషరీస్ తదితర శాఖల కార్యక్రమాల అమలు గురించి అడిగి తెలుసుకున్నారు.. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి ఏపీఎంఐపిడి ఉమాదేవి హార్టికల్చర్ అధికారి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జీనియస్ గ్లోబల్ స్కూల్ పై కేసు నమోదు చేయాలి - విద్యార్థి సంఘం ధర్నా

**గోనెగండ్ల ఆగస్టు 5 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన జీనియస్ గ్లోబల్ స్కూల్ పై జిల్లా విద్యాశాఖ అధికారులు కేసు నమోదు చేయాలని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నరసన్న డిమాండ్ చేశారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆనంతరం తహశీల్దార్ కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ హైవే రోడ్డు పక్కల అత్యంత ప్రమాదకర మైన ములుపుల దగ్గర పాఠశాలను ఏర్పాటు చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. పూరి గుడిసెలు వేసి విద్యార్థుల తల్లిదండ్రులకు వాటిని చూపించి వారి దగ్గర వేలకు వేలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని వారికి ఎంఈవో వత్తాసు పలుకుతున్నాడని వారు ఆరోపించారు. పాఠశాల ఏర్పాటు నిబంధనలను ఎంఈవో పాటించకుండా ఎలా అనుమతులు ఇచ్చారని వారు ప్రశ్నించారు. ఉన్నతాధికారులు స్పందించి పాఠశాల యాజమాన్యం పై ఎంఈవో తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, ఎల్లప్ప, రంజాన్, భాషా, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఎంపీ గోరంట్ల మాదవ్‌ను భర్తరఫ్ చేయాలి

**కర్నూలు న్యూసిటి, ఆగష్టు 5, ప్రభాతవార్తః** హిందూపురం పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్ మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తించినందున లోక్‌సభ స్పీకర్ వెంటనే ఎంపీని భర్తరఫ్ చేయాలని కర్నూలు, నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశం అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, గౌరు వెంకటరెడ్డి, కోడుమూరు ఇన్‌చార్జి అకెపోగు ప్రభాకర్‌లు డిమాండ్ చేశారు. శు క్రవారం టిడిపి పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మూడు సంవత్సరాల కాలంలో వైసీపీ నాయకుల నుండి మహిళల మాన ప్రాణాలకు రక్షణ కరువైందన్నారు. ఏ వైసీపీ నాయకుడి దగ్గరికి వెళ్లినా ఎప్పుడు ఏమి జరుగుతుందోనని మహిళలు అందోళనలో ఉన్నారన్నారు. నిన్నటి గోరంట్ల మాధవ్ సంఘటన పూర్తి అవమానకరంగా ఉందనీ, ఇంత జరుగుతున్నా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. వైయస్ఆర్‌సిపి అంటే రాసలీల పార్టీ అని నిరూపించారన్నారు. మున్సిపల్ చైర్మన్‌తో అసభ్యంగా ప్రవర్తించినప్పుడు, వైసీపీ ఎమ్మెల్యేలు క్యాబరేడ్యాన్సులు చేయించినప్పుడు వారిపై చర్యలు తీసుకుని వుంటే ప్రస్తుతం మాధవ్ ఇంత దుర్మార్గంగా ప్రవర్తించేవారు కాదన్నారు. మాధవ్ చేసిన ఢిల్లీస్థాయిలో రెండు రాష్ట్రాలకు మచ్చతెచ్చారన్నారు. వైయస్ఆర్‌సీపీ అంటే యువజన శృంగార కామ పిశాచుల పార్టీగా మారిందన్నారు. ఇలాంటి మృగాలకు ప్రజలే బుద్దిచెప్పాలని సూచించారు. 151 మంది ఎమ్మెల్యేల బలం ఉందని వీర్రవిగే వైసీపీలో 86 మందిపై క్రిమినల్ కేసులున్నాయనీ మరో 50 మందిపై సీరియస్ క్రిమినల్ కేసులున్నాయన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు షెక్ ముంతాజ్, కె నాగేంద్రకుమార్, సోమిశెట్టి నవీన్, పి రవికుమార్, అర్యశంకర్, రాజుయాదవ్, మహేష్‌గౌడ్, ఎల్లప్ప, బొగ్గుల బజారన్న, జేమ్స్, నరసింహులు, సత్రం రామకృష్ణుడు, పి హనుమంతరావు చౌదరి, బుర్రా వెంకటేశ్వర్లు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక కుంకుమార్చనకు వేలాదిగా తరలివచ్చిన మహిళలు

**బనగానపల్లెరూరల్, ఆగస్టు5, ప్రభాతవార్త:** మండలంలోని నందవరంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిమాత ఆలయంలో శ్రావణ రెండవ శుక్రవారం శ్రీ వరలక్ష్మివ్రతాన్ని పురస్కరించుకుని నిర్ణయించిన ముత్తైదువుల సామూహిక కుంకుమార్చన పూజలకు వేలాది మంది మహిళలు తరలివచ్చారు. ఆలయ ఈవో వి.ఎల్.ఎన్.రామానుజన్, ఆలయ చైర్మన్ పి.ఆర్.వెంకటేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక కుంకుమార్చన పూజలకు బనగానపల్లె మండలం నుండే కాకుండా నంద్యాల, కర్నూలు జిల్లాల పరిధి నుండి 3వేల మందికి పైగా ముత్తైదువులు తరలివచ్చారు. ఆలయ అర్చకులు ఆలయ ఆవరణంలో శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తులను నిలిపి పంచామృతాభిషేకాలు, ఇతర ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరుస క్రమంలో కూర్చుండచేసి వారిచేత అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహింపజేశారు. కొద్ది సంవత్సరాల నుండి శ్రావణ రెండవ శుక్రవారం రోజున సామూహిక కుంకుమార్చనల పూజలను నిర్వహిస్తున్నా ఈసారి మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ సిబ్బంది తరలివచ్చిన మహిళలకు వారు పూజ చేసుకునేందుకు వీలుగా తగు ఏర్పాట్లు చేశారు. ముత్తైదువులు వారి వెంట వచ్చిన వారు శ్రీచౌడేశ్వరిమాత మూలవీరాట్‌ను దర్శించుకుని అనంతరం సామూహిక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ అన్నదాన సత్రాలు భక్తులకు భోజన సదుపాయం కల్పింపజేశారు. వేలాది మంది భక్తులతో శ్రీ చౌడేశ్వరిమాత ఆలయం కిటకిటలాడింది. ఆలయ ఈవో రామానుజన్, చైర్మన్ పి.ఆర్.వెంకటేశ్వరరెడ్డిలు భక్తుల దర్శనాలకు ప్రత్యేక ఏర్పాట్లుచేసి అసౌకర్యంలేకుండా చర్యలు చేపట్టారు.

## లక్ష్మీసౌభాగ్యం కల్పించమ్మ - భక్తిశ్రద్దలతో వరలక్ష్మీ వ్రతం

**ఓర్వకల్లు, ఆగష్టు 5, ప్రభాతవార్తః** శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమి ముందు వచ్చే వరలక్ష్మీ వ్రతాన్ని మండలంలోని ఓర్వకల్లు, వుశేనాపురం, సోమయాజులపల్లె, నన్నూరు తదితర గ్రామ ప్రజలు శుక్రవారం భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. మహిళలు ఉదయానే న్న లేచి తలస్నానం అచరించి నూతన వస్త్రాలు ధరించి అమ్మవారిని కలశంలోకి అవాహన చేసి వివిధ రకాల పూలతో సుందరంగా అలకరించారు. అష్టోత్తర శతమానాలతో వరలక్ష్మీదేవుని పూజించి షడ్రాశోపేతమైన మహానైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ముత్తయిదువులకు పసుపు, కుంకుమ గాజులు రవిక, పూలు అందజేశారు. పుణ్యమి చంద్రుడు శ్రావణ నక్షత్రంలో సంచరించడం వల్లనే ఈశ్రావణమాసానికి ఇంతటి విశిష్టత ఉందని పురోహితులు జంధ్యాల మనోహర్‌వర్మ తెలిపారు.

## మురుగునీటిని బయటకు పంపించాలి

**ప్యాపిలి ఆగస్టు5(ప్రభాతవార్త):** నల్లరేగడి భూములలో మురుగునీరు బయటకు పోయే విధంగా కాలువలను చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి షేక్షావలి కోరారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రతి పంటలో రసం పీల్చే పురుగులు ఎక్కువగా రావడం వల్ల ఎర్రతెగులు వస్తుందని పేర్కొన్నారు. ఇమిడాక్లోప్రిడ్ ఎకరాకు 50మి.లీ, లీటరు నీటికి ఇమిడాక్లోప్రిడ్ మందును 30.5శాతం కలిపి పిచికారి చేయాలని, లేదా ఢైఫిన్‌తిరాన్, 1.25 గ్రాములను లీటరు నీటిలో, సల్ఫోక్షాఫ్లోరా మందును 50శాతండబ్ల్యూజి 0.75మి.లీ లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని కోరారు. ఎర్రతెగులుకు మెగ్నిషియం సల్ఫేట్ పదిగ్రాములను లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. వేరుశెనగ పంటలో మచ్చతెగులు, మొదలు కుళ్ళు తెగులు నివారణకు మాంకోజెబ్ 400 గ్రాములు, కార్బెండజిమ్ 200గ్రాములు లేదా క్లోరోథౌలోనిల్ 400 గ్రాములు లేదా హెక్జాకోనజోల్ 400మీ.లీ లేదా టెబ్యూకోనజోల్ 200మీ.లీ ఎకరాపోలంకు పిచికారి చేసుకోవాలని, వ్యవసాయాధికారులు ఇచ్చిన సలహాలను, సూచనలను పాటించి అధిక దిగుబడులను రైతులు సాధించాలని కోరారు.

## వీఆర్ఏల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

**కౌతాళం, ఆగస్టు05, ప్రభాతవార్త ;** వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని ఈనెల 11వ తేదీన చేపట్టే ధర్నా కార్యక్రమంలో వీఆర్ఏలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వీఆర్ఏల సంఘం జిల్లా నాయకులు ప్రహ్లాద పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర చేస్తున్న సంద ర్భంగా గ్రామ రెవెన్యూ సహాయకుల(వీఆర్ఏ)కు వరాలు కురిపించడం జరిగిందన్నారు. పేస్కేల్ వర్తింపచేస్తామని, నామినీలను రెగ్యులర్ చేస్తామని, టీఏ, డీఏ రూ.500 పెంచుతామన్నారు. నేడు టీఏ, డీఏలు రద్దు చేసి రికవరీ చేయడం సరికాదన్నారు. సీనియారిటీ ఉన్న వారిని స్వీపర్, వాచ్‌మెన్, వీఆర్వో ప్రమోషన్ ఇస్తామని, ప్రతి వీఆర్ఏకి మూడు సెంట్లు ఇంటి స్థలం, ఐదు ఎకరాల బంజరభూమి, వీఆర్ఏలపై దాడులు జరగకుండా రక్షణ కొరకు 353 సెక్షన్ అమలు చేస్తామని పాదయాత్ర సందర్భంగా హామీ ఇచ్చాడన్నారు. నేడు హామీలను అమలు చేయకుండా కాలయాపన చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈనెల 11వ తేదీన నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం నుంచి వైఎస్సార్ స్మృతివనం వరకు పాదయాత్ర చేయాలని జిల్లా కమిటీ నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ పాదయాత్రకు పెద్ద ఎత్తున వీఆర్ఏలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి-ఎమ్మార్పీఎస్

**కొత్తపల్లె, ఆగస్టు5, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ పై పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు నాగరాజు అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మందల కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణచేసి పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని వారు పేర్కొన్నారు. అలాగే వచ్చే ఎన్నికల్లో ఎమ్మార్పీఎస్‌ల సత్తా ఏమిటో చాటి చూపుతామని వారు పేర్కొన్నారు. అలాగే వచ్చే ఎన్నికల్లా ఎస్సీ వర్గీకరణ పై పార్లమెంట్ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దాసు, రాజు, రంజిత్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కుందూ నది ఉధృతికి ఆగిపోయిన రాకపోకలు

**బనగానపల్లెరూరల్, ఆగస్టు5, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం టంగుటూరు గ్రామ సమీపంలో కుందూ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. నంద్యాల, గోస్పాడు, బనగానపల్లె మండలాల సరిహద్దుల్లో కుందూ నది ఉంది. శ్రీశైలం ప్రాజెక్టుకు వరద పోటెత్తడం కుందూ పరివాహక ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండడంతో కుందూ నదికి భారీగా వరదనీరు చేరింది. రాయపాడు సమీపంలో వంతెన వరదనీటిలో మునిగిపోయింది. దీంతో ఈ మార్గంలో రాకపోకలకు అవాంతరం ఏర్పడింది. వరదనీరు వంతెన మీదుగా పారుతుండడంతో ఈ మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. కుందూ పరివాహక ప్రాంతం వెంబడి ఉన్న గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలకు వరదనీటి భయం పట్టుకుంది. బనగానపల్లె నుండి నందవరం, పాణ్యం మీదుగా నంద్యాలకు వెళ్లే ప్రధాన మార్గంగా ఉంది. అయితే టంగుటూరు మీదుగా నంద్యాలకు వెళ్లే దారి మరొక మార్గం. ఈ మార్గం గుండా నంద్యాలకు 15కిలోమీటర్ల ప్రయాణ దూరం తగ్గుతుంది. ఈ మార్గంలోని గ్రామాల ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల వారు కూడా టంగుటూరు మీదుగా నంద్యాలకు ప్రయాణిస్తుంటారు. మహనంది నుండి వచ్చే భక్తులు గాజులపల్లె మెట్ట, టంగుటూరు మీదుగా యాగంటికి వస్తుంటారు. అయితే రాయపాడు వంతెన నీటమునగడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వరద ఉధృతి తగ్గేవరకు ఈ ఇబ్బంది ఇలాగే కొనసాగుతుంది.

## 'చలో ఢీల్లీకి తరలిరండి - దండు వీరయ్య'

**కొలిమిగుండ్ల, ఆగష్టు 5, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ సాధనే ప్రధాన లక్ష్యంగా ఆగష్టు-8,9 తేదీల్లో దేశరాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నాకు మాదిగ సోదరులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఎపి ఎమ్మార్పీస్ రాష్ట్ర అధ్యక్షులు దండువీరయ్య మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం కొలిమిగుండ్లలో కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఢిల్లీలో ధర్నా అనంతరం ఆగష్టు-10,11,12 తేదీల్లో ఆంధ్రప్రదేశ్‌లోని ఆర్డీఓ కార్యాలయాలు, తహశీల్దార్ కార్యాలయాల ఎదురుగా ధర్నా నిర్వహించనున్నట్లు దండువీరయ్య పెర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు మాదిగ జాతికి ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీస్ మండల అధ్యక్షులు క్రిష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మద్దిలేటి, బాల ఓబులేసు, పి.మద్దిలేటి, మాధవ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామి కళ్యాణ మహిమోత్సవం

**నంద్యాల రూరల్, ఆగష్టు 5, ప్రభాతవార్తః** మండలంలోని పోలూరు గ్రామంలో వెలసిన శ్రీభద్రకాళిస్వామి వీరభద్రస్వామి ఏకాదశి కళ్యాణమహిమోత్సవం నిర్వహిస్తున్నట్లు శేఖర్, పవన్, చైతన్య, గ్రామపెద్దలు పేర్కొన్నారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ భద్రకాలి సమేత వీరభద్రస్వామి 11వ కళ్యాణోత్సవ కార్యక్రమాలు ఈనెల 7,8 తేదిల్లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 7న స్వామివారికి గోపూజ, గణపతిపూజ, కంకణాధారణ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే 8వ తేదిన శుద్ధ ఏకాదశి సందర్భంగా స్వామివారి లీలా కల్యాణమహిమోత్సవం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు ఈ శుభకార్యనికి హాజరై స్వామివారి కృపాకటాక్షముకు పాత్రులై తీర్థప్రసాదాలు స్వీకరించాలన్నారు. పోలూరు గ్రామంలో పట్టినప్పటి నుంచి ప్రజలందరికి అభయములు గుర్చి సమస్త శుభములు చేకూర్చా శ్రీవీరభద్రస్వామి గ్రామంలో వెలిశారన్నారు.

## శ్రీగిరిలో వైభవంగా సామూహిక వరలక్ష్మి వ్రతములు

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు05, ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో ధార్మిక కార్యక్రమాలు నిర్వహణలో భాగంగా దేవస్థానం రెండవ శ్రావణ శుక్రవారం రోజున ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలను నిర్వహించడం జరిగింది. ఈక్రమంలోనే ఆలయ ఉత్తరద్వారం ఎదురుగా ఉన్న చంద్రవతి కల్యాణమండపంలో ఏర్పాటు చేయగా దాదాపు 800 మందికి పైగా వరలక్ష్మి వ్రతంలో పాల్గోనడం జరిగింది. ఈక్రమంలోనే వరలక్ష్మి వ్రతంల శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న దంపతులు, శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్‌బోర్టు చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి దంపతులు పాల్గొన్నారు. కాగా ఈ వ్రతాలకు కావాలసిన పూజాద్రవ్యాలన్నింటిని దేవస్థానమే సమకూర్చింది. కాగా వ్రత కార్యక్రమంలోపాల్గొనే ప్రతీ ముత్తైదువుల కోసం వేరు వరుగా కలశాలను నెలకోల్పి శాస్త్రోక్తంగా ఈవ్రతం జరిపించబడింది. అదే విధంగా వ్రతాన్ని జరిపించుకున్న ముత్తేదువులందరికి అమ్మవారి శేషవస్త్రాలుగా రవికగుడ్డ, పూలు, గాజులు, శ్రీశైలప్రభ మాసపత్రిక, ప్రసాదం, శ్రీస్వామిఅమ్మవార్ల కైలాస కంకణాలు కూడా అందజేయడం జరిగింది. అదే విధంగా ముత్తైదువులందరికి ప్రత్యేక క్యూలైన్ ద్వారా స్వామిఅమ్మవార్ల దర్శనం కల్పించబడింది. తదనంతరం దేవస్థానం అన్నపూర్ణ భవనం నందు ముత్తైదువులందరికి అన్నప్రసాదాలు ఏర్పాటు చేయడం జరిగింది.

## వీరజవాన్‌కు ఘన సన్మానం

**ఎమ్మిగనూరు, ఆగస్టు05 ప్రభాతవార్త:** పదవీ విరమణ పొందిన వీర జవాన్ శివకుమార్‌కు మిత్రులు స్వస్థలానికి వచ్చినందకు ఘనంగా బ్రహ్మరథం పట్టారు, ఈసందర్భంగా వీర జవాన్ మాట్లాడుతూ గత 21 ఏళ్ల దేశ సేవలు ఎంతో ఆనందముగా చేసి తన స్వంత స్థలానికి రావడం జరిగిందని అయితే మిత్రులు అందరూ కలసి సన్మానిచడం ఎంతో సంతోషంగా ఉందన్నారు, దేశ సేవ చేసి వచ్చిన వీర జవాన్ 34వ వార్డు వైకాపా ఇంచార్జ్ వి రమేష్, బీమేష్, సత్య, ప్రసాద్‌లు ఘనంగా సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో ష్టణ బహోత్తమ పద్మశాలి సంఘం నాయకులు, వైకాపా నాయకులు నరిసింహులు, తెదెపా నాయకులు ఈరన్న, మల్లికార్జున, సూరి, వి శ్రీరాం తదితరులు పాల్గొన్నారు.

## 11న పాదయాత్రను జయప్రదం చేయండి

**కర్నూలురూరల్, ఆగస్టు5, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం కర్నూలు జిల్లా వీఆర్ఏల సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు కర్నూలు నగరంలోని కె.కె.భవన్ నందు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు పాదయాత్ర చేస్తున్న సందర్భంగా గ్రామ రెవెన్యూ సహాయకులకు వరాలు కురిపించడం జరిగింది. పే స్కేల్ వర్తింపజేస్తామని, నామినీలను రెగ్యులర్ చేస్తామని, టీఏ, డీఏలను రూ.500లకు పెంచుతామని చెప్పి మాట తప్పడం మంచిదికాదని ఆయన అన్నారు. అదే విధంగా ఆయన మాట్లాడుతూ టీఏ, డీఏలను రద్దుచేసి రికవరీ చేయమనడం అన్యాయమని గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం కర్నూలు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు అన్నారు. అలాగే సీనియారిటీ ఉన్నవారిని స్వీపర్లుగా, వాచ్‌మెన్లుగా, వీఆర్వోలుగా ప్రమోషన్లు ఇస్తామని, ప్రతి వీఆర్ఏకి 3సెంట్ల ఇంటి స్థలం, ఐదు ఎకరాల బంజరు భూమి, వీఆర్ఏల పై దాడులు జరగకుండా రక్షణ కొరకు 353సెక్షన్ అమలు చేస్తామని పాదయాత్ర సందర్భంగా హామీ ఇచ్చి ఆయన ప్రభుత్వం ఏర్పడి మూడున్నర సంవత్సరాలు కావస్తున్నా ఇచ్చిన హామీలను పరిష్కారం చేయనందున కర్నూలు వీఆర్ఏల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 11వ తేదిన నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం నుండి వైఎస్సార్ స్మృతివనం వరకు పాదయాత్ర చేయాలని జిల్లా కమిటీ నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ పాదయాత్రలో వేలాది మంది పెద్దఎత్తున వీఆర్ఏలు పాల్గొనాలని కర్నూలు జిల్లా వీఆర్ఏల సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు పిలుపునిచ్చారు.

## సైబర్ నేరగాళ్ళపై తస్మాత్ జాగ్రత్త

**నంద్యాల క్రైం, ఆగష్టు 5, ప్రభాతవార్తః** సైబర్ నేరగాళ్ళపై తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం లోన్‌యాప్ రుణాలపై ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఇన్‌స్టంట్ రుణాలు, లోన్‌యాప్ రుణాలపై జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుగూల్‌ప్లే స్టోర్‌లో వందలాదిగా లోన్‌యాప్ రుణాలు దర్శనమిస్తున్నాయి. అందులో ఆర్‌బి అనుమతులు పొందినవి కొన్ని అయితే అనుమతులు లేనివి రుణాలు తీసుకోవడం ఇబ్బంది అని అంతేకాక లోన్‌యాప్ డౌన్‌లోడ్ చేసుకున్న వెంటనే తమ వ్యక్తి గత సమాచారం మీ కాంట్రాక్టు అడ్రస్, పోటోలు, విడియోలు, మైక్రోపోన్ మొదలైనవి వారిచేతుల్లోకి వెళ్లిపోతుంది. అధికశాతంలో వడ్డీలు కట్టలేని వారిని ఇఎంఐ కట్టలేనివారిని మానసికంగా వేదించడం, బ్లాక్‌మెయిల్‌చేయడం తదితర నేరాలు చేస్తున్నారని తెలిపారు. మీ పోటోలను మ్యాపింగ్‌చేసి వాటిని అసభ్యకరంగా గానీ అశీస్లంగా మీ కాంట్రాక్టుకు పంపించి బేదిరింపులకు పాల్పడడం జరుగుతుందని వీరిపై ప్రత్యేక జాగ్రత్త వహించాలని కోరారు. ఈమధ్యకాలంలో లోన్‌యాప్‌లో రుణాలు తీసుకున్న వారిని ఆ నిర్వాహకులు వేదింపులు చేయడం వల్ల అనేక మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు. మరికొందరు సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ వ్యక్తులు నిరుద్యోగ యువత వీరిబారిన పడ్డారని తెలిపారు. నంద్యాల జిల్లా ప్రజలు ఇలాంటి వారు చేసే మోసాలకు లోనుకావద్దని కోరారు. అన్‌లైన్ వచ్చిందని ఓటిపి చెప్పడం వల్ల ఏవరైనా కాల్‌చేస్తే వాటిని నమ్మవద్దని చెప్పారు. ఈ నేరగాళ్ళపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## యువత దేశభక్తిని పెంపొందించుకోవాలి

### - ప్రతిఇంటా జాతీయజెండా ఎగరాలి - మున్సిపల్ కమిషనర్

**నంద్యాల విద్య, ఆగష్టు 5, ప్రభాతవార్తః** అజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా జెండా రంగ్ తిరంగ కార్యక్రమంలో యువతలో దేశభక్తిని పెంపొందించుకోవాలని 75 సంవత్సరాల స్వాతంత్ర్య సంబరాలు ఘనంగా నిర్వహించుకోవాలని మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. 15 రోజుల పండుగ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని 42 వార్డుల సచివాలయ సిబ్బందితో పాటు మున్సిపల్ ఉద్యోగులు బైక్‌ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ జెండాను పట్టుకొని మున్సిపల్ కార్యాలయం నుంచి సంజీవనగర్, శ్రీనివాససెంటర్, ప్రభుత్వాసుపత్రి నూనెపల్లె, బొమ్మలసత్రం మీదుగా పట్టణంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ప్రతిఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని వాలంటీర్ల ద్వారా ఈజెండాల పంపిణి జరుగుతుందన్నారు. రోజుకోక కార్యక్రమం నంద్యాల మున్సిపాలిటిలో జరుగుతుందన్నారు. పట్టణాన్ని అంతా ఆగష్టు 15కు సుందరీకరణగా తీర్చిదిద్దేందుకు అన్నిఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. యువతలో దేశభక్తిని పెంపొందించడంతో పాటు స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రలను నేటి యువత తెలుసుకోవాల్సిన అవశ్యకత ఎంతో ఉందన్నారు. వీధుల వెంట జాతీయ జెండా గేతాన్నిఅలపిస్తు సచివాలయ సిబ్బంది తిరిగారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు, మేనేజర్ శ్రీనివాసరావు, సిబ్బంది, డిఇలు, ఎఇలు పాల్గొన్నారు.

## వైయస్ ఆర్ ప్రభుత్వ పాలనలో ఊరు..వాడ సంతోషమే సంతోషం



**నంద్యాల క్రైం, ఆగష్టు 5, ప్రభాతవార్తః** వైయస్ఆర్ ప్రభుత్వ పాలనలో ఊరువాడ సంతోషమే సంతోషంగా ఉన్నారని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం 39వ వార్డులో మున్సిపల్ చైర్మన్‌మాబున్నిసా, అవార్డు కౌన్సిలర్ వెంకటలక్ష్మీ, మాజీ కౌన్సిలర్ దేశం సుధాకర్‌రెడ్డితో కలిసి గడప గడప కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. వర్షానికి లెక్కచేయకుండా ప్రజాసమస్యలింటూ పథకాలు ప్రజలకు వివరిస్తు గడప గడప కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. సమస్యలను తమముందుకు తీసుకొని అక్కడి ప్రజలు రావడం జరిగింది. తక్షణమే సంబంధిత అధికారులతో ప్రజలు ఇచ్చిన వినతులు తక్షణమే పరిష్కరించాలని అదేశాలు జారీచేశారు. టిడిపి ప్రభుత్వంలో అవినీతి పెట్రెగిపోయిందని స్పష్టం చేశారు. పథకాలు రావాలంటే లంచంలేనిదే పేద ప్రజలకు పథకాలు అబ్బేవికాదని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులపై టిడిపి నాయకులకు కనబడడం లేదన్నారు. తప్పుదు అరోపణలు చేయడం వల్ల రాష్ట్ర ప్రజలు నమ్మెస్థితిలో లేరన్నారు. మళ్లి రాష్ట్రంలో జగనన్న ముఖ్యమంత్రిని చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో వైసీపీ కౌన్సిలర్ కృష్ణమోహన్, ఆరీఫ్, నాయక్, షాదిక్, కిరణ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ జాకీర్ వుశేన్, జి హరిబాబు, కుమార్, అనిల్, మహబూబ్, అన్వర్, కలీల్, రబ్బి, వెంకటనారాయణ, జానీ, శంశాక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహానంది క్షేత్రంలో ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం



**మహానంది, ఆగష్టు 5, ప్రభాతవార్తః** ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది క్షేత్రంలో సామూహిక వరలక్ష్మీవ్రతం ఆలయ ఇఒ చంద్రశేఖర్‌రెడ్డి, అలయ వేదపండితులు రవిశంకర్ అవధాని అధ్వర్యంలో నిర్వహించారు. శ్రావణమాసం శుక్రవారం కావడంలో క్షేత్రంలో వరలక్ష్మీవ్రతం ఆలయ అధికారులు నిర్వహించారు. ముందుగా అలంకార మండపం నుంచి వరలక్ష్మీ అమ్మవారి కలశంతో పాటు పూజాద్రవ్యాలతో మహిళలు ప్రదక్షణంగా అభిషేక మండపం చేరుకున్నారు. అనంతరం వేదపడింతుల అధ్వర్యంలో గణపతి పూజ, పీఠార్చన, వరలక్ష్మీశోడోషోపాచార పూజ తోరణపూజ చేసి ప్రతకత శ్రవణం తదుపరి మహిళలు తోరణాలు కట్టుకొని పూజ అనంతరం వరలక్ష్మీ అమ్మవారిని కొనేరులో కలిపారు. దాతలుగా నంద్యాలకు చెందిన అవ్వారు గౌరినాథ్, సరపస్వతీ దంపతులు దాతలుగా సహకరించారు. ఈపూజా కార్యక్రమానికి మహిళలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజాకార్యక్రమం అనంతరం మహిళలకు ప్రసాదాలు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ఎఇఒ మధు, సూపరింటెండెంట్ ఈశ్వర్‌రెడ్డి, ఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మొహరం పండుగలో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు


మాట్లాడుతున్న ఎస్ఐ రామానుజులు

**ఆలూరు రూరల్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో జరగబోయే మొహరం పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆలూరు ఎస్ఐ పుల్లెం రామానుజులు అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ హింసాత్మక గ్రామాలైన అరికెర, అంగస్కల్, మరకట్టు, పెద్దహోతూరు గ్రామాల్లో గట్టి నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. ఎవరైనా పీర్ల చావిడి దగ్గర రాత్రి వేళల్లో అల్లర్లకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని కావున పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ సూచించారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

**పత్తికొండ, ఆగస్టు 5, ప్రభాతవార్త :** తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని ఏసిడిపిఓ నిర్మల అన్నారు. శుక్రవారం పట్టణంలోని అంజనేయనగర్ పాఠశాల ఆవరణలో తల్లిపాల వారోత్సవాలు అంగన్‌వాడి సిబ్బందితో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు మంచి పౌష్టికారం అందించాలని అంగన్‌వాడి టీచర్లకు సూచించారు. అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తగించడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. బిడ్డకు ఆరు నెలల పాటు తల్లిపాలు ఇవ్వాలన్నారు. గర్భవతులు, బాలింతలకు పాలు, గుడ్లు, కూరగాయలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సౌభాగ్య, సుమిత్రమ్మ, అంగన్‌వాడి టీచర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు తప్పనిసరిగా పంటనమోదు చేసుకోండి

**హాలహర్వి, ఆగస్టు 5, ప్రభాతవార్త :** రైతులు తప్పనిసరిగా పంటనమోదు చేసుకోవాలని ఏఓ శివశంకర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో ఆర్‌బికె కేంద్రంలో ఏఓ శివశంకర్ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ హుసేన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తప్పక పంట నమోదు చేసుకోవాలని ఈ పంట నమోదు చేసుకున్న రైతులకు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు సబ్సిడీ ట్రాక్టర్లు, ఎరువులు ఇతరిత్ర లాంటివి రైతులు సద్వినియోగం చేసుకునే అవకాశం ఉందని కావున రైతులు పంటనమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవిశంకర్, ఏఈఓ హనుమంతు, ఇంద్రజ, రైతులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

**హాలహర్వి, ఆగస్టు 5, ప్రభాతవార్త :** బాల్యవివాహాలు ఎవరైనా చేస్తే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని ఐసిడిఎస్ పిడి కెఎల్ఆర్‌కె కుమారి హెచ్చరించారు. మండల పరిధిలోని అర్థగేరి గ్రామంలోని రెండవ అంగన్‌వాడి కేంద్రం, హాలహర్విలోని నాల్గవ అంగన్‌వాడి కేంద్రాలను ఐసిడిఎస్ పిడి కెఎల్ఆర్‌కె కుమారి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి ఆయా అంగన్‌వాడి కేంద్రాల్లోని రికార్డులు, భోజనాలను పరిశీలించి అనంతరం గర్భవతులు, బాలింతలతో తల్లిపాల వారోత్సవాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి 7వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారని కావున గర్భవతులు, బాలింతలు వారోత్సవాల్లో పాల్గొని తగిన సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. గర్భవతులు, బాలింతలు మంచి పోషకాహారం తీసుకోవాలన్నారు. గర్భం దాల్చినప్పుడు నుండే పాలు, గుడ్లు, పండ్లు కూరగాయలు తీసుకుని గర్భవతులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అలాగే శ్రావణ మాసం సందర్భంగా గర్భవతులు గుడ్లు, పాలు చాలావరకు తీసుకోవడం లేదని పండుగని వాటిని వదిలేశారని మా దృష్టికి వచ్చిందని కావున ఇలాంటి అపోహలు వద్దని ఆరోగ్యం కోసం మంచి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రసవం అయిన గంటలోనే బిడ్డకు ముర్రుపాలు తాగించాలని సూచించారు. అంగన్‌వాడి కేంద్రాల కు వచ్చే పిల్లలకు ఆటలతో పాటు చదువును నేర్పేందుకు పిల్లలకు సంబంధించిన పుస్తకాలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే విద్యార్థులు అభినయ గీతాలు చెప్పడంతో పిడి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే హాలహర్విలో 2,3,4 కేంద్రాలకు నాడు-నేడు కింద భవనాలు మంజూరు కావడంతో త్వరలోనే పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లలిత, సూపర్‌వైజర్ శిభారాణి, అంగన్‌వాడి టీచర్లు అనసూయమ్మ, శ్రీదేవి, జ్యోతి, ఓ శ్రీదేవి, ఆశావర్కర్లు శివమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొననా న్నరు.


తల్లిపాల వారోత్సవాలపై మాట్లాడుతున్న పిడి కుమారి

## గ్రామ ఊరువాకిలి నిర్మాణానికి రూ.20వేలు విరాళం


మార్లమడికి గ్రామ పెద్దలకు విరాళం అందిస్తున్న జడ్‌పిటిసి

**చిప్పగిరి, ఆగస్టు 5, ప్రభాతవార్త :** హొళగుంద మండలం మార్లమడికి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ ఊరువాకిలి నిర్మాణానికి ఆ గ్రామ మాజీ సర్పంచ్ మోహన్‌రాజు, పెద్దలు గాది, లక్ష్మినారాయణ, నల్లారెడ్డి, మల్లికార్జున, పంపాపతిరాజు, వెంకటేష్, సాదిక్‌వలిలు వచ్చి జడ్‌పిటిసి విరుపాక్షిని కలిసి తమ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ ఊరువాకిలికి తనవంతు సహాయం చేయాలని కోరగా స్పందించిన జడ్‌పిటిసి విరుపాక్షి రూ.20వేలు అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాన సంపాదించిన కష్టార్జితంలో కొంతభాగం గ్రామాల అభివృద్ధి మరియు ప్రజల సేవకు ఉపయోగిస్తున్నానని తెలిపారు. తాము వచ్చి ఊరువాకిలి నిర్మాణానికి విరాళం అడిగిన వెంటనే రూ.20వేలు అందించిన జడ్‌పిటిసి విరుపాక్షికి కృతజ్ఞతలు తెలిపారు. దాన గుణ స్వభావం కలవాడు విరుపాక్షి అని కొనియాడారు.

## రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం.. దేశాన్ని కాపాడుకుందాం..

**ఆలూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త :** నూతన జాతీయ విద్యావిధానం రద్దు చేయాలి, విద్యను కాపాడుకుందాం..రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం..దేశాన్ని కాపాడుకుందాం..అని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు పోతురాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆలూరు పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు నూతన విద్యావిధానాన్ని వ్యతిరేకిస్తూ ఎస్ఎఫ్ఐ అఖిల భారత జాత ఈ నెల 1న ప్రారంభమైందన్నారు. అఖిల భారత జాత వాల్‌పోస్టర్లను బిసి బాయ్స్ మేనేజ్‌మెంట్ హాస్టల్ నందు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యను కాపాడుకుందాం రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో దేశవ్యాప్తంగా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 5జాతలు 29రాష్ట్రాల్లో పర్యటిస్తూ దేశవ్యాప్తంగా విద్యారంగంలో



నెలకొన్న సమస్యలను తెలుసుకుని పోరాటాన్ని రూపొందించే దిశగా జాతలు నిర్వహిస్తున్నారన్నారు. కేంద్రప్రభుత్వం బిజెపి నేడు తిని తిండిపైన, కట్టుకునే బట్టపైన ఆఖరికి చనిపోయిన తర్వాత శవంపైన కూడ జిఎస్‌టితో దాడి చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కన్యాకుమారిలో ప్రారంభమైన అఖిల భారత జాత చెన్నై మీదుగా 4వ తేదీన మన రాష్ట్రంలోని తిరుపతికి చేరుకుం దన్నారు. రాష్ట్రంలో ఒంగోలు, గుంటూరు, విజయవాడ పలు జిల్లాల్లో పర్యటిస్తూ ఈ నెల 8న కర్నూలుకు చేరుకుని ఆదోని, ఆలూరుకు ఎస్ఎఫ్ఐ అఖిల భారత రావడం జరుగుతుందన్నారు. కావున విద్యా ర్థులందరు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సహాయ కార్యదర్శులు హరికృష్ణ, గిరిమూర్తి, రవి, మహేష్, నరసింహ, వీరస్వామి, పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్ సమస్యలు ప్రభుత్వానికి పట్టవా

**ఎమ్మిగనూరు క్రైం, ఆగస్టు 05 ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్లో సమస్యలు రాష్ట్ర ప్రభుత్వానికి పట్టవా అని పిడిఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు మహేంద్ర బాబు ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక పట్టణంలో గాంధీ నగర్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో తాలుకా స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి రాక ముందు ప్రజా సంకల్ప యాత్రలో సంక్షేమ హాస్టల్లో సోంత భవనాలు కేటాయించి పౌష్టికాహారం ఇస్తానని చెప్పి అదేవిధంగా సన్న బియ్యం పంపిణి చేస్తానని చెప్పి ప్రతి నెలలో హాస్టల్ నిద్ర కార్యక్రమం చేపడతానని చెప్పి అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్న సంక్షేమ హాస్టల్ల సమస్యలు మాత్రం పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఛలో సిఎం కార్యక్రమంతో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో తాలుకా అధ్యక్షులు రామకృష్ణ నాయుడు, నరసింహ రెడ్డి, లక్ష్మణ్, దశరథ్, యోగి, సిద్దు, పవన్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

## కడుమూరు గ్రామంలో హైపోద్రావణం పిచికారి

**మిడుతూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మండలంలోని కడుమూరు గ్రామంలో వీధులలో పంచాయితీ కార్యదర్శి కళ్యాణ్‌సింగ్, సర్పంచ్ జీవరత్నం ఆధ్వర్యంలో శుక్రవారం హైపోద్రావణం పిచికారి చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ప్రభావం వల్ల దోమలు, సీజినల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందు జాగ్రత్తగా ద్రావణం పిచికారి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఏసేపు, కరుణానిధి, కళ్యాణి, ఆశావర్కర్లు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.


హైపోద్రావణం పిచికారి చేస్తున్న పి.యస్.

## వైసిపి యువజన విభాగం కమిటీ అధ్యక్షులుగా కె వెంకటయ్య ఎంపిక

**తుగ్గలి, ఆగస్టు 5, ప్రభాతవార్త :** వైసిపి యువజన విభాగం కమిటీ మండల అధ్యక్షులుగా కె వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా ఎం ఈశ్వర్‌రెడ్డి, లక్ష్మణస్వామిలు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. పత్తికొండ పట్టణంలోని వైసిపి కార్యాలయం నందు మండలంలోని వైసిపి నాయకుల సమక్షంలో నూతన మండల కమిటీని ఎన్నుకన్నట్లు తెలిపారు. వైసిపి యువజన విభాగం కమిటీ మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులుగా తమను ఎన్నుకుని ఎంపిక చేసినందుకు పత్తికొండ శాసనసభ్యురాలు ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు, మండలంలోని వైసిపి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## మండలంలో వైభవంగా వరలక్ష్మివ్రతం వేడుకలు

**మద్దికెర, ఆగస్టు 5, ప్రభాతవార్త :** వరలక్ష్మివ్రతం పురస్కరించుకుని మండలంలోని మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం మద్దికెర, ఎం అగ్రహారం, పెరవలి తదితర గ్రామాల్లోని మహిళలు ప్రత్యేక అలంకరణతో వరలక్ష్మిని అలంకరించి పూజలు చేశారు. ఈ సందర్భంగా తమ ఇళ్లలో వరలక్ష్మి పూజలను వేదపండితుల చేత ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఆర్యవైశ్య ఆద్వర్యంలో మహిళలు వరలక్ష్మివ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వున్నారు.



## బిజెపి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

**పత్తికొండ, ఆగస్టు 5, ప్రభాతవార్త :** బిజెపి ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు చెన్నయ్య, 1104 నాయకులు పరమేష్, డిహెచ పిఎస్ నాయకులు గురుదాస్, సిపిఐ నాయకులు రాజాసాహెబ్‌లు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో పట్టణంలోని స్థానిక నాలుగు స్థంబాల దగ్గర నాయకులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు వారు సం పూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి రాకముందు ఎస్‌సి వర్గీకరణ చేస్తామని మాటిచ్చారని అధికారంలోకి వచ్చి 8ఏళ్ల అయినా ఇచ్చిన మాట నిలబెట్టు కోలేకపోయారన్నారు. తక్షణమే ఎస్‌సి వర్గీకరణ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రామకొండ వెంకటేష్, సుభాష్ చంద్రబోష్, నరసింహుడు, ఈశ్వరయ్య, రవికుమాం పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు

## బిడ్డ పుట్టిన గంటలోపు అమ్మపాలు తాగించాలి

**హొళగుంద, ఆగస్టు 5, ప్రభాతవార్తక :** బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు తాగించాలని అంగన్‌వాడీలు కార్యకర్త ఉమాదే వి, అమరమ్మలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సులువాయి గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రం తల్లిపాల వారోత్సవాలను హెల్త్ సిబ్బంది మంగమ్మ, ఆశావర్కర్ల ఆద్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశారు. అలాగే గ్రామ పురవీధుల గుండా తల్లిపాల వారోత్సవాలపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆలూరు సిడిపిఓ లలిత, సూపర్‌వైజర్ శిభారాణిల ఆదేశాల మేరకు ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. బిడ్డకు ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలే ఇవ్వాలన్నారు. ఆరు నెలలు నిండిన తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వాలని సూచించారు. బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వల్ల ఆరు నెలల్లోపు గర్భం దాల్చే అవకాశం ఉండదన్నారు. ఇది సహజ కుటుంబ నియంత్రణ పద్ధతి ఉపయోగపడుతుందన్నారు. తల్లిపాలు(ముర్రుపాలు)ను బిడ్డ పుట్టిన గంటలోపే ఎందుకు పట్టించాలని అనే అంశంపై వారికి అవగాహన కల్పించారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాలను ప్రోత్సహించండి అనే నినాదాలు చేశారు. తల్లిపాల గురించి ఇంకా పెద్దఎత్తున ప్రచారం నిర్వహించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అంగన్‌వాడి కార్యకర్త ఉమాదేవి, అమరమ్మ

## హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించిన డిగ్రీ కళాశాల విద్యార్థులు


ర్యాలీ చేస్తున్న డిగ్రీ విద్యార్థులు

**నందికొట్కూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త:** 75వ స్వాతంత్ర మహోత్సవాల కార్యక్రమాలలో భాగంగా గురువారం స్తానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు హర్ ఘర్ తిరంగా ( ప్రతి ఇంట త్రివరణ పతాకం) వర్ధిల్లాలి అనే నినాదంతో కళాశాల నుండి పటేల్ సెంటర్ ఆర్టీసీ బస్టాండు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కళాశాల వద్ద ప్రిన్సిపల్ డా.సునీత ర్యాలీని ప్రారంభించారు. జాతీయ సమైఖ్యతను, భారత దేశ ప్రగతిని చాటి చెప్పడానికి, దేశ ఔన్నత్యాన్ని గొప్పదనాన్ని తెలియజేసే మన త్రివర్ణ పతాకం ప్రతి భారతీయుని గుండెల్లో దేశభక్తిని కలుగజేయాలని ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలని దేశ ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపు మేరకు విద్యార్థులకు ప్రతి రోజు వ్యాసరచన, వక్తృపుపోటీలు, పెయింటింగ్, దేశభక్తి గీతాల పోటీలు నిర్వహించి వారిలో దేశభక్తిని పెంపొందిస్తున్నట్లుగా ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంచాలకులు డాక్టర్.ఎం.అన్వర్ హుస్సేన్, అధ్యాపకులు డా.మనోహార్, డా.తాజుద్దీన్, డా.ఖాజాహుస్సేన్, శ్రీమతి ఘాన్సీ, డా.చిట్టెమ్మ, డా.రాజ్‌గోపాల్‌రెడ్డి, శ్రీమతి సుమలత, డా.కలిముల్లా, డా.లక్ష్మిదేవి, డా.అమర్‌నాథ్‌రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ పేరుతో విద్యార్థులతో వెట్టిచాకిరి

**పత్తికొండ, ఆగస్టు5, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ పేరుతో విద్యార్థులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. విద్యార్థులు కళాశాలకు చదువుకునేందుకు వస్తే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ పేరుతో కళాశాల పరిసరాల ప్రాంతాల్లో పిచ్చిమొక్కలను పీకించడం, తరగతి గదులను శుభ్రం చేయిస్తున్నారని వారు విమర్శించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్‌కు ప్రతి క్లాస్ రూమ్‌లో ఐదు నుండి పదహేను మంది ఆసక్తి ఉన్న విద్యార్థుల పేర్లు నమోదుచేసుకుని ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి వారితో వారానికి ఒకసారి శ్రమదానం చేయించుకోవడం ఆనవాయితీ. కాని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆసక్తిలేని కొంత మంది విద్యార్థులతో ఇటువంటి పనులు చేయించుకోవడం ఎంతవరకు సమంజసమని విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. మాతో పనులు చేయించుకోని కళాశాల డెవలప్‌మెంట్ చేశామని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కూడా సక్సెస్ చేశామని చెప్పుకుని సంబంధిత అధికారులు బిల్లులు చేసుకుని సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని వారు విమర్శిస్తున్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చదువుకునేందుకు వస్తే ఇలా వెట్టిచాకిరి చేయించుకోవడం బాధాకరమని వారన్నారు. అధ్యాపకులు మాత్రం వేలకు వేలు వేతనాలు పొందుతూ విద్యార్థులు చెల్లించిన ఫీజులను సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆసక్తిలేని విద్యార్థులను ఇటువంటి పనుల నుంచి మినహాయించాలని వారు కోరుతున్నారు. దీని పై ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌ను వివరణ కోరగా ప్రిన్సిపాల్ ఆదేశాల మేరకు పనులు చేయాల్సిందేనని ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌కు కమిషనర్ నుండి మెమోలు జారీ అవుతాయని ఆయన వివరణ ఇచ్చారు.

## వరలక్ష్మీవ్రతంతో ధన ధాన్య సంపద వరించును



**వెల్దుర్తి, ఆగస్టు5, ప్రభాతవార్త :** వరలక్ష్మీవ్రతంతో ధన ధాన్య స ంపద వరించునని అర్చకులు తెలిపారు. మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి భీమలింగేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని వరలక్ష్మీ వ్రతంను ముత్తయిదు మహిళలు, భక్తులతో కలిసి నిర్వహించారు. లక్ష్మీదేవి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. వరలక్ష్మీ మహత్యం గురించి పండితులు వివరించారు. అనంతరం నిర్వాహకులు లక్ష్మీరెడ్డి భక్తులందరికి అన్నదానంతో పాటు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేల అద్దెలు కడుతున్నాం మాకు న్యాయం చేయండి


నిరసన చేస్తున్న దుకాణదారులు

**కర్నూలుక్రైం, ఆగస్టు5, ప్రభాతవార్త:** కర్నూలు నగరం యూకాన్ షాపులో వేలకు వేలు అద్దెలు చెల్లించి దుకాణాలను నడుపుతున్నామని కాని కొన్ని బంకుల వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని దుకాణాదారులు శుక్రవారం కాంప్లెక్స్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా దుకాణదారుడు సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ కొన్ని ఏళ్లుగా అద్దె దుకాణాలలో వివిధ వ్యాపారులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం కొన్ని బంకుల వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని వాటిని కట్టడి చేయాలని గత కొన్ని రోజులుగా మున్సిపల్ అధికారులు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడం జరిగిందని కాని సమస్య పరిష్కారం కావడంలేదని ఆయన పేర్కొన్నారు. తక్షణమే వ్యాపారులకు నష్టం కలిగించే దుకాణాలను తొలగించాలని ఆయన కోరారు.

## అయిల్ డిపోను తనిఖీ చేసిన అధికారులు


తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

**ఎమ్మిగనూరు క్రైం, ఆగస్టు 05 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలోని శ్రీ శివ ఎంటర్‌ప్రైజస్ అయిల్ డిపోను ఫుడ్ ఇన్స్‌పెక్టర్ శేఖర్‌రెడ్డి, షెక్‌గౌస్‌లు అకస్మికంగా శుక్రవారం తనీఖీలు చేశారు, అయిల్ దుకాణంలో యాజమన్యం స్వంతంగా నూనె ప్యాకెట్లు, బాక్సులలో తయారుచేసిన నూనెను విక్రయస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు తనీఖీలు నిర్వహించిన్నట్లు అదికారులు తెలిపారు. అనంతరం నూనె తయారు చేసిన వాటిని షాంపుల్‌గా సేకరించి నాణ్యతమైన నూనెనా కల్తి నూనెనా అన్న విషయంపై ల్యాబ్‌కు పంపి రిపోర్టు అనంతరం వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు, అంతే కాకుండా నూనె వినియోగదారుల అవసరాల నిమిత్తం అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## వైసిపి నూతన మండల కమిటీ ఎంపిక

**తుగ్గలి, ఆగస్టు 5, ప్రభాతవార్త :** తుగ్గలి మండలం వైసిపి నూతన మండల కమిటీ ఎన్నిక సమావేశం పత్తికొండ పట్టణంలోని వైసిపి కార్యాలయం నందు శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని మండల వైసిపి నాయకుల సమక్షంలో ప్రకటించారు. అధ్యక్షుడిగా జిట్టానాగేష్ యాదవ్, ఉపాధ్యక్షులుగా మంకి లింగన్న, ఏ రాధాకృష్ణ, బిసి సెల్ అధ్యక్షుడిగా గంగాధర్, రైతువిభాగం అధ్యక్షునిగా శ్రీనివాసులురెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడిగా కె వెంకటయ్య, ఎస్‌సి సెల్ అధ్యక్షునిగా గిడ్డయ్య, ఎస్‌టి సెల్ అధ్యక్షుడిగా జగదీష్ నాయక్, విద్యార్థి యువజన విభాగం సోషల్ మీడియాలతో పాటు పలు నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. దీంతో ఎంపికైన నూతన కమిటీ సభ్యులను పూలమాలతో సన్మానించి అభినందించారు. నూతన కమిటీలో తమపై ఎన్నుకున్నందుకు పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు, మండలంలోని వైసిపి నాయకులకు నూతన కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జగన్నాథ్‌రెడ్డి, తుగ్గలి రాతన మోహన్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, అట్లా బ్రదర్స్, గోపాల్‌రెడ్డి, బసిరెడ్డి, రామకొండ, సుధాకర్‌రెడ్డి, చెన్నంపల్లి, సుంకన్న, ముక్కెళ్ల, లక్ష్మణ్‌స్వామి, వెంకటేష్, నౌనేపాటి, బొందిమడుగుల ఈశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రంగారెడ్డి ఆచారి వడ్డే రంగస్వామిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## 7న గురువందన కార్యక్రమం

**ఆదోని టౌన్, ఆగస్టు05, ప్రభాతవార్త ;** పట్టణంలోని వీరశైవ కళ్యాణ మండపంలో ఆదివారం కర్ణాటక రాష్ట్ర సింధనూరు తాలుకా వలబల్లారి మఠం పీఠాధిపతి శ్రీ సిద్ధలింగమహాస్వాముల వారి గురువందన కార్యక్రమం ఉంటుందని, ఆ స్వామిభక్తులు అల్కురమఠ మహర్షి విజయ్‌కుమార్, మరాళారాధ్యస్వామి చంద్రశేఖరయ్య, ఎం.డి.బసవ రాజుస్వామి తెలిపారు. శుక్రవారం స్థానిక ఓ హోటల్‌లో గురువందన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలబల్లారి మఠం పీఠాధిపతి శ్రీ సిద్ధలింగయ్యస్వామి, మండిగిరి కల్లుమఠం పీఠాధిపతి గురుసిద్ధస్వామి ఆదివారం సాయంత్రం కళ్యాణ మండపంలో గురువందన కార్యక్రమం ఉంటుందన్నారు. ఇందులో ఆధ్యాత్మిక విషయాలు, ధర్మప్రచారాలు, స్వామివార్లకు పూజలు ఉంటాయని తెలియజేశారు. భక్తులు పీఠాధిపతుల ఆశీర్వాదం తీసుకోవాలన్నారు.


కరపత్రాలనువిడుదల చేస్తున్న భక్తులు

## తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యం

**బనగానపల్లెరూరల్, ఆగస్టు5, ప్రభాతవార్త:** తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యకరమని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శివశంకరుడు తెలిపారు. శుక్రవారం టంగుటూరు గ్రామ అంగన్‌వాడీ కేంద్రాన్ని డాక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన తల్లుల సమావేశంలో మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని అందులోని కొలెస్ట్రామ్ అనేక వ్యాధులు రాకుండా కాపాడుతుందని తెలిపారు. కాన్పు అయిన అరగంటకే పాలు పట్టాలని సూచించారు. తల్లిపాల వారోత్సవాలలో ఆరోగ్యకర్తలు తప్పనిసరిగా పాల్గొని తల్లిపాల ఆవశ్యకతను గురించి తెలపాలని ఆయన సూచించారు. అనంతరం ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో పాల్గొని దోమలు పెరగకుండా చూసుకోవాలని డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధుల బారిన పడకుండా ప్రజలు వారి ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని డాక్టర్ శివశంకరుడు తెలిపారు. నీటి నిలువ ఉన్నచోట బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, ఆరోగ్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.


తల్లిపాల ఆవశ్యకతను వివరిస్తున్న డాక్టర్ శివశంకరుడు

## వైసిపి ఎంపి గోరంట్ల మాధవ్‌ను భర్తరఫ్ చేయాలి

**ఆలూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త :** వైసిపి హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్‌పై అధిష్టానం చర్యలు తీసుకుని భర్తరఫ్ చేయాలని ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్ వైకుంఠం శివప్రసాద్, సీనియర్ నాయకులు దేవేంద్రప్పలు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ వైకాపా ఎంపిల్లో సిగ్గులేనితనం కనిపిస్తుందని రాష్ట్రానికి దక్కాల్సిన హక్కులపై కేంద్రంపై ఒత్తిడి తేవడంలో విఫలమయ్యారన్నారు. ఎంపి చేసిన ఇలాంటి అసభ్యకరమైన వీడియోలు యావత్ రాష్ట్రంలో మహిళలు ఛీకొడుతున్నారన్నారు. ఇంత జరిగినా తప్పును కప్పి పుచ్చుకునేందుకు ఆయన టివి చానళ్లపై, నాయకులపై ఆగ్రహించడం సరికాదన్నారు. ఇలాంటి ఘటనపై సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఎంపి గోరంట్ల మాధవ్‌పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## తమ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

**చిప్పగిరి, ఆగస్టు 5, ప్రభాతవార్త :** మన చుట్టూ ఉన్న పరిసరాల పరిశుభ్రతతోనే మన ఆరోగ్యాలు కూడ పదిలంగా ఉంటాయని ఈఓపిఆర్‌డి సంజన్న ప్రజలకు సూచించారు. శుక్రవారం రామదుర్గం, బెల్డోన, కుందనగుర్తి గ్రామాల్లో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బందితో కలిసి పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ చెత్త సంపద కేంద్రాలను, సచివాలయ రికార్డులను పరిశీలించారు. సర్పంచ్ రోహిణి, పంచాయతీ కార్యదర్శులు సిసింద్రీ, సురేంద్ర, రామాంజనేయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పై అవగాహన సదస్సు



**కొత్తపల్లె, ఆగస్టు5, ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధుల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎర్రమఠం పీహెచ్‌సీ డాక్టర్ శ్రీనివాసులు అన్నారు. శు క్రవారం మండల పరిధిలోని ముసలమడుగు గ్రామంలో ప్రజలకు సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికినీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే కాచి చల్లార్చిన నీటినే తాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జైన్ కంపెనీలో వరద భీభత్సం



నీటితో నిండిపోయిన షెడ్డు

**జూపాడుబంగ్లా, ఆగస్టు 5, ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలల పరిధిలోని తంగడంచ జైన్ కంపెనీలో ఇటీవల కురిసిన వర్షాలకు వరద భీభత్సం సృష్టించింది. కంపెనీకి కేటాయించిన భూములు గుండా ప్రవహిస్తున్న చిన్న చిన్న వాగులు వంకలు ఉప్పొంగి కంపెనీ ఆస్తులకు భారీ నష్టం వాటిల్లింది. పాలిహౌస్ పూర్తిగా పూర్తిగా దెబ్బతినడమే కాకుండా రైతులకు సరఫరా చేసేందుకు అందులో నిల్వ వుంచిన లక్షలాది టిష్యూ, అరటి, బొప్పాయి మొక్కలు ప్రవాహ్ ఉధృతికి కొట్టుకోపోయాయి. మొక్కలను నిల్వతో పాటు సరఫరా చేసేందుకు ఉంచిన ప్లాస్టిక్ క్రేట్లు, బుట్టలు కొట్టుకుపోయాయి. శుక్రవారం నాటికి వరద కొంత తగ్గు ముఖం పట్టడంతో కొట్టుకోపోయిన క్రేట్లు తదితర సామాగ్రిని సిబ్బంది ప్రోగు చేస్తున్నారు. అంతే కాకుండా కంపెనీలో కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన అంతర్గత రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి.

## 'అంకాలమ్మ ఆలయంలో చోరీ

:- అమ్మవారి ఆభరణాలు అపహరణ ..

**కనకాద్రిపల్లె(కొలిమిగుండ్ల), ఆగస్టు 5, ప్రభాతవార్త :** మండలంలోని కనకాద్రిపల్లె గ్రామంలో నంద్యాల- బెంగుళూరు ప్రధాన రహదారి పక్కనే వెలసిన అంకాలమ్మ ఆలయంలో చోరీ జరగడం మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రోజు లాగే గురువారం రాత్రి కూడా పూజల అనంతరం ఆలయానికి తాళం వేసి ఇంటికి వెళ్లినట్లు ఆలయ ప్రధాన అర్చకులు మహేశ్ఆచారి తెలిపారు. అయితే శుక్రవారం ఉదయం వెళ్లి చూడగా ఆలయం తలుపులు తెరిచి వున్నాయని, తాళం పగుల గొట్టి వస్తువులు చిందరవందరగా వేసి వుండడంతో చోరీ జరిగినట్లు గుర్తించామన్నారు. అమ్మవారి బంగారు తాళిబొట్టు, వెండి కిరీటం, కళ్లు, కోరలు తదితర వస్తువులతో పాటు హుండీలో నగదు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. వీటి విలువ సుమారు రూ.1లక్ష మేర వుంటుందని అన్నారు. శ్రావణ శుక్రవారం అమ్మవారిని అలంకరించాలన్న ఉద్దేశ్యంతో వస్తువులను ఆలయంలోనే వుంచినట్లు అర్చకులు తెలిపారు. ఈమేరకు కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇటీవల చిల్లర దొంగల బెడద అధికంగా మారడంతో ప్రజలు తీవ్ర అందోళన చెందుతున్నారు.

## వైభవంగా వరలక్ష్మీవ్రతం



అమ్మవారిని దర్శించుకుంటున్న ప్రజాప్రతినిధులు

**ఆస్పరి, ఆగస్టు 5, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆస్పరి సమీపంలో వెలసిన శ్రీ గాయత్రీమాత ఆలయంలో శ్రావణ శుక్రవారం కావడంతో శ్రీ వరలక్ష్మీవ్రతం మహిళలు వైభవంగా నిర్వహించారు. ముందుగా వేదమాత గాయత్రీమాత ఆలయంలో అర్చకులు రూపామోహన్‌శర్మ అమ్మవారికి గంగపూజ, కుంకుమార్చన, పుష్పాభిషేకం, ఆకుల పూజ, గాయత్రీ హోమం, మహామంగళారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆస్పరి ఎంపిపి సుంకర ఉమాదేవి, ఎంపిడిఓ మల్లేశ్వరి, శంకరబండ సర్పంచ్ విజయలక్ష్మి, సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్, మాజీ మండల కన్వీనర్ రామాంజినేయులు, మండల కోకన్వీనర్ పురుషోత్తమ్‌రెడ్డి తదితరులు వరలక్ష్మీవ్రతంలో పాల్గొని గాయత్రీమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఏఈ యమునప్ప, జూనియర్ అసిస్టెంట్ శృతి, ఎంపిటిసి రాధాకృష్ణ, బనవనూరు సర్పంచ్ పెద్దిరెడ్డి, వైసిపి నాయకులు నాయుడు, పెద్దిరెడ్డి, దత్తాత్రేయ రెడ్డి, రంగన్న, గోవిందురాజు, విజయ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కాలువలో పడి యువకుడు గల్లంతు

:- ఆచూకీ కోసం గాలిస్తున్న పోలీసులు

**హొళగుంద, ఆగస్టు 5, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని స్థానిక హొళగుంద ఎల్ఎల్‌సి చెక్‌పోస్టు కాలువ వద్ద రాజస్థాన్ యువకుడు రమేష్(25) ప్రమాదవశాత్తు కాలువలో జారి పడి గల్లంతైనట్లు స్థానికులు తెలిపారు. వివరాల మేరకు ఇలావున్నాయి. గాజు టీగ్లాసుల వ్యాపారం చేస్తూ మధ్యాహ్నం పూట ఎల్ఎల్‌సి కాలువలో స్నానం కోసం దిగుతూ ప్రమాదవశాత్తు కాలు జారి నీటిలో పడడంతో నీటిప్రవాహం ఎక్కువగా ఉన్నందున గల్లంతైనట్లు స్థానికులు తెలిపారు. ఆయనను రక్షించడానికి స్థానికులు ప్రయత్నించారని నీటి ప్రవాహ ఉధృతి కారణంగా రక్షించలేకపోయామని తెలిపారు. అనంతరం స్థానికులు, పోలీసులు గాలిస్తున్న స్థానికులు తెలిపారు.

## హిందుపురం ఎంపీ గోరంట్ల మాధవ్ రాజీనామా చేయాలి

**గూడూరు, ఆగస్టు, 05, ప్రభాతవార్త:** సభ్యసమాజం సిగ్గుతో తల దించుకునెల అసభ్యకరంగా ప్రవర్తించిన హిందుపురం ఎంపి గోరంట్ల మాధవ్ తక్షణమే తన పదవికి రాజనామా చేయాలని గూడూరు పట్టణ టీడీపి అధ్యక్షుడు బోయ గజెంద్రగోపాల్ నాయుడు, సీనియర్ టీడీపీ నేత దండు సుందరాజు డిమాండ్ చేశారు. ఎంపి గోరంట్ల మాధవ్ ఓ మహిళతో వీడియో కాల్లో నగ్నంగా మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడాన్ని ఎంపి స్పందిస్తూ టీడీపీ నేతలు, కమ్మకులంపై చేసిన ఆరోపనలను గూడూరు టీడీపీ పట్టణ అధ్యక్షుడు గజేంద్ర గోపాల్ నాయుడు, సీనియర్ టీడీపీ నేత సుందరాజు ఖండించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ వైసీపీ పాలనలో మహిళలపై అసభ్యరకంగా ప్రవర్తిస్తూ తెలుగు జాతితే ఆ పార్టీ నేతలు మచ్చ తెస్తున్నారని మండి పండిపడ్డారు. మార్ఫింగ్ వీడియోలు అన్న ఎంపీ గోరంట్ల మాధవ్ వాటిని రుజువు చేసుకోవాలే తప్ప కులాలు, ప్రతిపక్ష పార్టీలు, మీడియాపై రుద్దడం ఏంటని వారు ప్రశ్నించారు. టీడీపీ నేతలు తులసికృష్ణ, నాగప్పయాదవ్, మైనార్టి నాయకుడు డాక్టర్ మన్నన్, వడ్డేనాగేష్, సులేమాన్ టీడీపీ నేతలు తదితరులు ఉన్నారు.



# కొలిచేవారికి కొంగుబంగారంగా చింతలాముని, నల్లారెడ్డి స్వాములు

:- 7నుండి దశమి ఉత్సవాలు

:- ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

:- ఆలయ ధర్మకర్త పి పార్వతి



స్వాముల ఆలయం





కొలువుదీరిన చింతలాముని, నల్లారెడ్డిస్వాములు

**ఆస్పరి, ఆగస్టు 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో కొలిచే వారికి కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ చింతాలముని, నల్లారెడ్డి స్వాముల దశమి ఉత్సవాలు ఈ నెల 7వ తేదీ నుండి 9వ తేదీవరకు జరుగుతున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పి పార్వతి, సర్పంచ్ శంకరమ్మ, గ్రామపెద్దలు సీతారామిరెడ్డి, మాజీ ఎంపిటిసి జలలక్ష్మి, వెంకన్న, ఎంపిటిసి నరసప్పలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ ప్రతి ఏడాది శ్రావణమాసంలో శ్రీ చింతలాముని, నల్లారెడ్డి స్వాముల గురుశిష్యుల బంధానికి ప్రత్యేకంగా ఈ దశమి ఉత్సవాలు జరుగుతుతాయన్నారు. దశమి ఉత్సవాల సందర్భంగా శ్రీ చింతలాముని, నల్లారెడ్డి స్వాముల ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. దశమి ఉత్సవాల వివరాలు ఇలా వున్నాయి. 7న ఆదివారం శ్రీ చింతలాముని, నల్లారెడ్డి స్వాముల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గురుశిష్యులైన శ్రీ చింతలాముని, నల్లారెడ్డి స్వాములను ప్రత్యేక పూలమాలలతో అలంకరించి రాత్రి ఆలయ ధర్మకర్త పార్వతి ఇంటి నుండి స్వామి వారి ఆభరణాలను మేళతాళాలతో భాజభజంత్రీలతో ఆలయానికి తీసుకొచ్చి చింతలాముని అశ్వాన్ని ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరిస్తారు. 8న సోమవారం తెల్లవారుజామున కుంకుమార్చన, పంచామృతాభిషేకం, ఆకుపూజ వంటి ప్రత్యేక పూజలు ఆలయ పురోహితులు నిర్వహిస్తారు. శ్రీ చింతలాముని స్వామి ఆలయం నుండి స్వామి వారి అశ్వ వాహనాన్ని పల్లకిని గ్రామ పురవీధుల గుండా ఊరేగిస్తూ నల్లారెడ్డి స్వామి వారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తిరుగు ఊరేగింపులో స్వామి వారి అశ్వానికి భక్తులు పండ్లు, మిఠాయిలు తినిపిస్తారు. అశ్వం పండ్లు, మిఠాయిలు తింటే భక్తుల కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం. 9న మంగళవారం శ్రీ చింతలాముని, నల్లారెడ్డి స్వాముల ఆలయంలో స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. చివరిరోజు ప్రతి ఏడాదిలాగనే రాక్షసులకు పశువులు బలిదానం సమర్పిస్తారు. మూడురోజుల పాటు జరిగే దశమి ఉత్సవాలకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ అన్నదానం, నీటిసౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఎస్ఐ వరప్రసాద్ ఆద్వర్యంలో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఏపి ఫుడ్ కమీషన్ మెంబర్‌లు పదవీ విరమణ

- పదవీ విరమణ పొందిన గుడిసె కృష్ణమ్మ





**కర్నూలు, ఆగస్టు 5, ప్రభాతవార్త** ప్రతినిధి :ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమీషన్ మెంబర్స్ ఐదుగురు పదవికాలం శుక్రవారంతో ముగిసింది. కర్నూలు జిల్లా నుండి గుడిసె కృష్ణమ్మ 2017ఆగస్టు 7న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమీషన్ మెంబర్‌గా పదవీ భాధ్యతలు చేపట్టారు. అప్పటి నుండి ఆమె తనదైన శైలిలో ప్రభుత్వ అధికార యంత్రాంగంను సమన్వయ పరచుకుని క్షేత్రస్థాయిలో ప్రభుత్వ హాస్టల్స్, అంగన్‌వాడి కేంద్రాలను తనిఖీలు నిర్వహించారు. ప్రధానంగా ప్రభుత్వ హాస్టల్స్‌లలో చదువుతున్న బాలికల సమస్యలపై దృష్టి సారించి ఆ దిశగా అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేశారు. శుక్రవారం విజయవాడలోని కార్యాలయంలో ఐదుగురు ఫుడ్ కమీషన్ సభ్యులు తమ ఐదేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఫుడ్ కమీషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి ఆద్వర్యంలో ఫుడ్ కమీషన్ సభ్యులకు ఘన సన్మానం జరిగింది. చైర్మన్‌తో పాటు స్టాఫ్ సభ్యులను సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. తనకు కమీషన్ మెంబర్‌గా అవకాశం కల్పించిన తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్, కెఈ కుటుంబానికి గుడిసె కృష్ణమ్మ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## 'గడపగడపకు' విశేష స్పందన...

- ఎమ్మెల్యేకు పూలదండలు, శాలువాలతో సన్మానం



గడపగడపలో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

**ఆదోనిలీగల్, ఆగస్టు05, ప్రభాతవార్త ;** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నియోజకవర్గ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పట్టణంలోని 19వ వార్డుకు చెందిన ఇందిరానగర్, ఉప్పరగేరిలలో ఇంటింటికి తిరిగి ప్రజల సాదక, బాధకాలు అడిగి తెలుసుకున్నారు. వార్డు కౌన్సిలర్ చలపతి ఆధ్వర్యంలో గడప, గడపకు తిరిగి ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా..? లేదా అన్న విషయాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ప్రజలు పూలదండలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ రేషన్‌కార్డులు, పింఛన్‌లు ఇతరత్రా విషయాలు అడిగి రానివారికి కూడా తదుపరి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు సుఖసంతోషాలో ఉండాలన్న ఉద్దేశ్యంతో అద్భుతమైన సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతిపక్షం వారు సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేకనే వైసీపీపై బురదజల్లే యత్నం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘురామిరెడ్డి, చైర్మన్ శాంత, వైస్ చైర్మన్‌లు గౌస్, నరసింహులు, వైసీపీ నాయకులు డా.మధుసూదన్, పట్టణ అధ్యక్షులు దేవా, అర్చకపురోహిత సంఘం నాయకులు వెల్లెల మధుసూదనశర్మ, రేణుక, విద్యుత్ ఏఈ నాగభూషణం, మున్సిపల్ ఏఈ మదన్, మహిళా వైసీపీ నాయకురాళ్లు శ్రీలక్ష్మి, జిలేకాబి, మండల, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయరామిరెడ్డి, వివిధ వార్డులకు చెందిన కౌన్సిలర్‌లు మధు, అశోక్, కిషోర్, గోవిందరాజులు, లక్ష్మన్నరావు తదితరులు పాల్గొన్నారు.

## పైప్‌లైన్‌పై పోలీస్ నిఘా పెట్టండి

### డిఎస్పీకి మున్సిపల్ చైర్మన్ వినతి



**డోన్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** డోన్ పట్టణ ప్రజలకు నీటి పంపిణీ విషయంలో ఏకైక ఆధారమైన గాజుల దిన్నె ప్రాజెక్టునుంచి డోన్ పట్టణానికి సరఫరా చేసే నిటిపంపిణీ పైప్‌లైన్‌పై పోలీసులు నిఘాను పెట్టాలని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, వైస్ చైర్మన్ కోట్రికె హరికిషన్‌లు డోన్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డికి ఒక వినతిపత్రంలో కోరారు. జిడిపి నుంచి డోన్ పట్టణ సమీపంలోని ఫిల్టర్ బెడ్స్ వరకు దాదాపు 65 కిలోమీటర్ల మేర 60సెం.మీ. వెడల్పాటి బిడబ్ల్యుఎస్‌సి (బార్ ర్యాపిడ్ స్టీల్ సిలెండ్రికల్) పంపింగ్ లైన్‌ను ఏర్పాటుచేసినట్లు వినతిపత్రంలో వారు తెలిపారు. ఈ పైప్‌లైన్‌ద్వారా డోన్ పట్టణ మొత్తానికి మంచినీరు జిడిపినుంచి సరఫరా అవుతోంది. అయితే అంత దూరంనుంచి సరఫరా చేసే పైప్‌లైన్‌ను మార్గమద్యలో కొంతమంది పశువుల కాపర్లు, గొర్రెల కాపర్లతోపాటు పొలం యాజమానులైన రైతులుకూడా ఉద్దేశ్యపూర్వకంగా పైప్‌లైన్‌ను అక్కడక్కడ ద్వంసం చేయడం, అక్రమంగా నీటిని లీకేజి చేసి వాడుకోవడం జరుగుతోంది. దీంతో డోన్‌కు సమృద్ధిగా జిడిపినుంచి రావాల్సిన నీళ్ల సక్రమంగా సరఫరా కాకుండా కొరత ఏర్పడుతోంది. పలు పర్యాయాలు తమ సిబ్బంది వారికి హెచ్చరించినప్పటికి ఫలితం లేకపోవడంతో తాము పోలీసుల దృష్టికి తీసుకరావాల్సి వచ్చిందని పేర్కొన్నారు. కావున పైప్‌లైన్‌ను ద్వంసంచేసి నీటిని అక్రమంగా ఎవ్వరుకూడా వాడుకోకుండా ఇకపై పోలీసులు తమ పైప్‌లైన్ వెంట పెట్రోలింగ్ (పోలీస్ నిఘా)ను ఉంచాలని డిఎస్పీ శ్రీనివాసరెడ్డికి చైర్మన్ అందించిన వినతిపత్రంతో రాజేష్, హరికిషన్‌లు కోరారు.

## అర్హులందరు బూస్టర్ డోస్ వేయించుకోవాలి

### - జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు



**కర్నూలు, ఆగస్ట్ 05, ప్రభాతవార్త :** జిల్లాలో 18 నుండి 59 సంవత్సరాల వయస్సు ఉండి అర్హులైన వారందరు బూస్టర్ డోస్ వేయించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి శశిభూషణ్ రెడ్డి ని ఆదేశించారు. శుక్లవారం స్థానిక కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి మరియు సిబ్బందితో జిల్లాలో బూస్టర్ డోస్ వ్యాక్సినేషన్ ప్రక్రియ పై జిల్లా కలెక్టర్‌సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 60 వేల బూస్టర్ డోస్ వ్యాక్సినేషన్లను ఆరోగ్య కేంద్రాలకు పంపిణీ చేశారని, కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు ప్రైమరీ హెల్త్ సెంటర్ కేంద్రాలలో, అలాగే యు పి హెచ్ సి కేంద్రాలలో కూడ 18 నుండి 59 సంవత్సరాల వయస్సు ఉండి అర్హులైన ప్రజలందరూ వీలైనంత త్వరగా వ్యాక్సినేషన్ వేయించుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రెండు రోజుల్లోపు ఈ ప్రక్రియ పూర్తి కావాలన్నారు..18 నుండి 59 ఏళ్ల వారికి 16 లక్షల 13 వేల మందికి ప్రికాషనరీ డోస్ అందించాల్సి ఉండగా, ఇప్పటివరకు ఒక్క లక్ష 47 వేల మందికి మాత్రమే అందించామని, రానున్న కాలంలో వీరందరికీ వేసే. విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. ఆశ, ఏఎన్ఎం, మెడికల్ ఆఫీసర్లు సమన్వయంతో పనిచేయలన్నారు.. మండల స్థాయిలో తహసిల్దార్ ఎంపీడీవో తత్తర అధికారులతో కూడిన మండల టాస్కోర్స్ కమిటీ మీటింగ్లు నిర్వహించి ఈ ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..

## ఇంటర్ పరీక్షల్లో ఇద్దరు విద్యార్థులు మాస్ కాపీయింగ్‌కు బుక్‌చేసిన అధికారులు

**నంద్యాల విద్య, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉమ్మడి జిల్లాల్లో 84 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నారు. నిన్నటి రోజున కర్నూలు బి క్యాంపులోని ఒకేషనల్ జూనియర్ కళాశాల సెంటర్‌నం. 10051లో ఒక విద్యార్థిని మాల్‌ప్రాక్టిస్ కింద బుక్‌చేశారు. శుక్రవారం గణితం, బాటనీ సివిక్స్ పరీక్షల్లో సైతం అదే కళాశాలకు చెందిన మొదటి, రెండవ సంవత్సరంకు చెందిన ఇద్దరు విద్యార్థులు మాల్‌ప్రాక్టిస్‌కు పాల్పడగా అధికారులు బుక్‌చేసినట్లు ఆర్ఐఓ గురువయ్యాశెట్టి, డివిఇఓ పగిడి రామన్‌లు తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి, సంవత్సర పరీక్షల్లో జనరల్ విద్యార్థులు 15141 విద్యార్థులకు గాను 741 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 981కి గాను 65 మంది గైర్హాజరయ్యారు. రెండవ సంవత్సరం పరీక్షల్లో జనరల్ విద్యార్థులు 8484 విద్యార్థులకు గాను 542 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 673 మందికి గాను 29 మంది గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలలో ఆర్ఐఓ 4 పరీక్ష కేంద్రాలు, డివిఇఓ 14 పరీక్ష కేంద్రాలు, హెచ్‌పిసి 8 పరీక్ష కేంద్రాలు, డిఇసి 16 పరీక్ష కేంద్రాలు, స్క్వాడ్ 30 పరీక్ష కేంద్రాలు, ఇతర అధికారులు 70 పరీక్ష కేంద్రాలను తనిఖీచేశారు. జిల్లా మొత్తం మీద పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. అయితే కర్నూలులోని బి క్యాంపులో ఉన్న ఒకేషనల్ కళాశాలలో మాల్‌ప్రాక్టిస్ కింద ముగ్గురు విద్యార్థులు బుక్‌కావడం అందోళన కలిగిస్తుంది

## రేగడగూడూరులో గడపగడప



**రేగడగూడూరు(వెలుగోడు), అగస్టు5, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక గడపగడప కార్యక్రమం వెలుగోడు మండలంలోని రేగడగూడూరు గ్రామంలో శుక్రవారం చేపట్టిన కార్యక్రమానికి శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పాను రేగడగూడూరు గ్రామస్థులు భార గజమాలను క్రేన్ సహాయంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అయన ఇంటింట కార్యక్రమంలో నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు, కుల మతాలకు అతీతంగా అందిస్తున్న నవరత్నాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయో తెలుసుకోవడానికి గడపగడప కార్యక్రమాన్ని శ్రీకారం చేపట్టినట్లు అయన వివరించారు. అయన ప్రతి గడపగడప వెళ్ళి సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకొని మీకు ఏవైన సమస్యల ఉన్నాయని తెలుసుకొని వాటిని పరిష్కరించమని సంబందిత శాఖ అధికారులకు అదేశించారు. తమ సమస్యలను తనదృష్టి తీసుకొని వస్తే వెంటనేప రిష్కారిస్తానని తెలిపారు. ఇంటింట వైకపా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఈ ఫలాలు తమకు అందుతున్నాయని ప్రజలు ఎమ్మెల్యేకు తెలిపి సంతోషాన్ని పంచుకున్నారు. ఈకార్యక్రమంలోశ్రీశైల నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త శిల్పా భువనేశ్వరరెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి దేశం తిరుపంరెడ్డి, నందిరెడ్డి రామిరెడ్డి, శ్రీశైల దేవస్థాన డైరెక్టర్ , మాజీ జెడ్పీటీసీ అంబాల సావిత్రమ్మ, ఎంపీపీ లాలం రమేష్, సర్పంచ్‌లు దర్గా రజియాబి, వేల్పుల జయపాల్, వెలుగోడుసింగిల్ విండో చైర్మన్ వంగాల నాగేశ్వరరెడ్డి, ప్రధానకార్యదర్శి రాంమోహన్‌రెడ్డి, ముంతల విజయభాస్కర్‌రెడ్డి, బీసీసెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శిబోగోలు శివశంకర్‌నాయుడు, ఎం సుధాకర్‌రెడ్డి, వై సుధాకర్‌రెడ్డి, షంషీర్ అలి, తెలుగు వెంకటరమణ, కే భాష, లాయర్ ఆసీఫ్ అలిఖాన్, అబ్దుల్ వాహిద్, తదితరులు పాల్గొన్నారు.

### కర్నూలు ఎంపిడివో ఆఫీస్‌ను తనిఖీచేసిన

## సమాచార హక్కుచట్టం కమిషనర్



సమాచార హక్కుచట్టం రికార్డులను పరిశీలిస్తున్న సమాచార హక్కుచట్టం కమిషనర్ కాకర్ల చిన్నారెడ్డి

**కర్నూలురూరల్, ఆగస్టు5, ప్రభాతవార్త:** కర్నూలు మండలం ప్రజాపరిషత్ కార్యాలయాన్ని సమాచార హక్కుచట్టం కమిషనర్ కాకర్ల చిన్నారెడ్డి తనిఖీచేశారు. విజయవాడ నుండి కర్నూలుకు చేరుకున్న సమాచార హక్కు చట్టం కమిషనర్ శుక్రవారం కర్నూలు మండల ఎంపిడివో కార్యాలయంలోని సమాచార హక్కు చట్టానికి సంబంధించి పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మండల ఎంపిడివో అదయ్య, కర్నూలు మండల ఏవో భాస్కర్‌నాయుడు, కర్నూలు మండల ఈవోఆర్డీ నాగేశ్వరరెడ్డి, కర్నూలు మండల సహాయ పౌర సమాచార అధికారి ఎం.అమరేంద్రుడు, కర్నూలు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన వారందరి పింఛన్ ఇవ్వడమే సి.యం.ధ్యేయం



**నందికొట్కూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో అర్హులైన వారందరికి పార్టీలకు అతీతంగా పింఛన్లు ఇవ్వడమే రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో నూతనంగా మంజూరు అయిన వితంతు, వృద్ధాప్య పింఛన్లను స్థానిక మున్సిపల్ కార్యాలయంలోను పలు సచివాలయాలలో లబ్దిదారులకు చైర్మన్ అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు కొన్ని సాంకేతిక కారణాల వల్ల తాత్కాలికంగా నిలబడిన అవి పునరుద్దరించడం జరుగుతుందని తొలగించారనే ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన తెలిపారు. వైకాపా ప్రభుత్వం సంక్షేమ పతకాలను అంధించడంలో ప్రధమస్థానంలో ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అర్షపోగు ప్రశాంతి, కౌన్సిలర్లు అబ్దుల్ రవూఫ్, అబ్దుల్ హమీద్, చిన్నరాజు, చాంద్‌బాష, లాలువం ప్రసాద్, అశోక్, అల్లూరి క్రిష్ణ, కొండ్రెడ్డి విజయమ్మ, యం.వాణి, వీరబొమ్మ రూపాదేవి, చింతా లక్ష్మీదేవి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## నాపై వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదు ; సూపరింటెండెంట్

- తాను ఏ తప్పు చేయలేదు

- ఆరోపణలపై విచారణ చేపడుతున్నాం ; ఈఓ



మాట్లాడుతున్న సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు

**కౌతాళం, ఆగస్టు05, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి లడ్డూ క్రయ, విక్రయాల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణల్లో వాస్తవంలేదని, తాను విచారణకు సిద్ధమేనని సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వచ్చిన ఆరోపణలు అవాస్తవమని చెప్పారు. దానికి సంబంధించిన మీ వద్ద ఏవైనా ఆధారాలు ఉంటే చూపించాలన్నారు. ఈ సంవత్సరంలడ్డూ ఇన్‌చార్జి తనకు ఇచ్చారని తెలిపారు. తాను, ఈఓ లడ్డూ తయారు చేసే వారికి 80 గ్రా. లడ్డు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించామన్నారు. చేసేవాళ్లు కొత్తవాళ్లు కాబట్టి ఒక సైజు పెద్దగా, ఒక సైజు చిన్నగా చేస్తున్నారన్నారు. 20 సంవత్సరాల నుంచి తాను ఇక్కడే విధులు నిర్వహిస్తునాన్నని, బదిలీ ఇంతవరకు తనకు రాలేదని, బదిలీ వస్తే తప్పకుండా వెళ్తానని చెప్పారు. 10 కేజీల వెండి తీసుకున్నానని ఆరోపణలు వచ్చిందని, అది వాస్తవం కాదన్నారు. ఒకవేళ నిరూపిస్తే ఏ శిక్షకైనా తాను సిద్ధమేనని చెప్పారు. నా సర్వీసులో 10 గ్రా. అక్రమంగా తీసుకోలేదని, అన్ని ఆరోపణలు అవాస్తవమేనని తెలిపారు. తనపై లేనిపోని ఆరోపణలు చేసే వారు ఆధారాలతో ఆరోపణలు చేయాలన్నారు. దీనిపై స్పందించిన ఈఓ వాణి మాట్లాడుతూ ఆరోపణలు ఉంటే తనదృష్టికి తీసుకురావాలని చెప్పారు. విచారణ చేపడతామన్నారు.

## రోజు వర్షం రైతన్నను ముంచుతుంది

-పొలాల్లో నీరు నిలిచిన రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి -ఏవో

**గోనెగండ్ల ఆగస్టు 5 ప్రభాతవార్త :** గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ముసురు కోవడంతో పత్తి, ఉల్లి పంటకు తీవ్రనష్టం వాటిల్లితుంది. శుక్రవారం తెల్లవారుజామున కురిసిన వర్షం కారణంగా గంజహళ్ళి, గోనెగ ండ్ల, ఐరాన్‌బండ, ఎన్నెకండ్ల, తదితర గ్రామాల్లోని పత్తి పొలాల్లో వర్షం నీరు నిలిచింది. దీంతో పత్తి పంట దెబ్బతింటుందని రైతులు ఆదోళన చెందుతున్నారు. గంజహళ్ళి గ్రామానికి చెందిన వలిసాహెబ్ రెండు ఎకరాలలో, మలేష్ ఒకటిన్నర ఎకరం పొలాల్లో వర్షం నీరు నిలిచింది. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గోనెగండ్ల ,ఎమ్మిగనూరు, నందవరం మండల పరిసరాల్లో గత నాలుగైదు రోజులు నుంచి ప్రతి రోజు వర్షం కురియడం వల్ల పత్తి, ఉల్లి, వేరుశనగ పంటలు, తడిసిపోయి రైతులకు నష్టం కలుగుతుంది. నియోజకవర్గంలో పత్తి 20వేల హెక్టార్లు, 6వేల హెక్టార్లులో ఉల్లి, 5వేల హెక్టార్లులో వేరుశనగ పంటలు సాగు చేశారు. అయితే వర్షం కారణంగా పత్తి పంట పొలాల్లో వర్షపు నీరు నిలవడంతో పంట కుళ్లిపోవడమే గాక వైరస్ సోకడంతో ఆకులు పసుపచ్చగా మరిపోతున్నాయి. పట్టిన కాయలు రాలిపోవడమేగాక పూత సైతం రాలిపోతుందని రైతులు తెలిపారు. ఉల్లి పంటకు నీరు ఎక్కువ కావటంతో మజ్జిగ తెగులు సోకింది. దీంతో రైతులు లబోదిబో మంటున్నారు. వేరుశనగ పంట వర్షాలు ఎక్కువగా కురియడంతో పంట ఏపుగా పెరుగుతుందే గాని విత్తనాలు పట్టడం లేదని రైతులు తెలుపుతున్నారు, ముసురు రైతన్నలకు ముంచుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పొలంలో నీరు నిలిస్తే తీసుకోవలసిన జాగ్రత్తలు : రాజకిశోర్, ఏవో గోనెగండ్ల.** 1. పొలంలో నీరు ఎక్కువగా నిలువ ఉండకుండా వాలు గల ప్రదేశం నుంచి నీటిని బయటకు పంపివేయాలి. 2. డీఏపీ ఎకరంకు 3కేజీలు నీటిలో కరిగించి ప్రతి మొక్క తడిచే విదంగా పిచికారి చేయాలి 3. చీడ పురుగుల బారి నుంచి ట్రైకోడర్మ విరిడి 8-10 గ్రాములు, లేదా టెబుకోనజోల్ 250మిల్లీ లీటర్లు లేదా ప్రాసికొనజోల్ 250 గ్రాములు మొక్కలు తడిసే విదంగా పిచికారి చేయాలి. 4. పొలంలో నిలిచిన నీరు తిసివేసిన తరువాత 19,19,19లు పిచికారి చేసుకోవాలి. ఈ విధంగా చేయడం వల్ల అధిక వర్షాల వల్ల పంటలకు కలిగి నష్టలను సవరించవచ్చు ఆయన తెలిపారు.



పత్తి పంటలో నిలిచిన వర్షపు నీరు